E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 135 (కాంప్లిమెంటరీ కాపీ) 11-3 - 2024 పేజీలు : 12

Digital Edition






## బిఆర్ఎస్‌తో పొత్తుకు మాయావతి గ్రీన్ సిగ్నల్

తెలంగాణలో బీఆర్ఎస్‌తో పొత్తుకు బీఎస్పీ అధినేత్రి మాయావతి అంగీకారం తెలిపారు. ఈ మేరకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ బీఎస్పీల కూటమి చర్చలపై నిన్న ఏర్పడిన సందిగ్ధానికి బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి కొద్దిసేపటి క్రితమే తెరదించినట్లు ప్రవీణ్ కుమార్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. వివరాలు 2లో



## యూపీలో మోదీ పర్యటన 15 విమానాశ్రయ ప్రాజెక్టులు ప్రారంభం

ప్రధాని మోదీ ఇవాళ ఉత్తరప్రదేశ్‌లో పర్యటించారు. ఇందులో భాగంగా ఆయన రూ. 9,800 కోట్ల విలువైన 15 విమానాశ్రయ ప్రాజెక్టులను ప్రారంభించారు. ఇందులో 12 కొత్త టర్మినల్ భవనాలు కూడా ఉన్నాయి. అజంగఢ్‌లో జరిగిన బహిరంగ ర్యాలీలో మోడీ.. పూణె, కొల్హాపూర్, గ్వాలియర్, జబల్‌పూర్, ఢిల్లీ, లక్నో, అలీగఢ్, అజంగఢ్, చిత్రకూట్, మొరాదాబాద్ విమానాశ్రయాల్లో కొత్త టర్మినల్ భవనాలు ప్రారంభించారు. 2లో



## ఈ నెల 16 వరకు నీట్ దరఖాస్తుల పొడిగింపు

హైదరాబాద్ : నీట్ అభ్యర్థులకు కేంద్రం తీపి కబురు చెప్పింది. జాతీయ స్థాయిలో వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే నీట్ పరీక్షకు దరఖాస్తుల గడువును కేంద్రం పొడిగించింది. నీట్ అండర్ గ్రాడ్యుయేట్ పరీక్ష ఆన్ లైన్ దరఖాస్తుల గడువును ఈ నెల 16 వరకు పొడిగిస్తున్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టీఏ) ప్రకటించింది. దరఖాస్తులు భారీ సంఖ్యలో వస్తున్నందున గడువు పొడిగిస్తున్నట్టు ఎన్ టీఏ వెల్లడించింది. దేశవ్యాప్తంగా నీట్ యూజీ పరీక్షను ఎన్ టీఏ మే 5న నిర్వహిస్తోంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు వెబ్ పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని ఎన్ టీఏ సూచించింది.




## బీజేపీలో చేరిన నలుగురు బీఆర్ఎస్ నేతలు..

లోక్‌సభ ఎన్నికలకు ముందు తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. మరికొంత మంది బీఆర్ఎస్ నేతలు ఇవ్వాల బీజేపీలో చేరారు. సీతారాం నాయక్, జలగం వెంకట్ రావు, సైదిరెడ్డి, గోడం నగేశ్ బీజేపీ కండువా కప్పుకున్నారు. బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు లక్ష్మణ్, తెలంగాణ ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్, ఎమ్మెల్యే మహేశ్ గౌడ్ సమక్షంలో బీజేపీలో ఈ చేరికలు జరిగాయి. అలాగే, కాంగ్రెస్ నేత శ్రీనివాస్ గోమాస బీజేపీలో చేరారు.



## ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం కానున్న సీఎం

ఇవాళ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కానున్నారు. సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ)లో అన్ని రకాల సంఘాల నేతలతో సమావేశం అవుతారు.ఈ సమావేశంలో ప్రధానంగా పెండింగ్‌లో ఉన్న 4డీఏలు, 317 జీవో సవరణలు, ఉద్యోగుల ఆరోగ్య పథకం(ఈహెచ్ఎస్), ఉద్యోగుల మెడికల్ బిల్లులు, సీపీఎస్ రద్దు, ఉద్యోగుల సాధారణ బదిలీలు, పీఆర్సీ, జోనల్ వ్యవస్థ తదితర అంశాలపై చర్చించనున్నారు.ఉపాధ్యాయ సంఘాల నాయకులు వచ్చే వారంలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను దృష్టిలో ఉంచుకుని.. పెండింగ్‌లో ఉన్న బిల్లులను కేబినెట్ సమావేశంలో ప్రకటించే అవకాశాలున్నాయని చెప్పారు. వివరాలు 2లో



## జీవో నంబర్ 3 తెచ్చిందే కేసీఆర్ సర్కారు: సీతక్క

హనుమకొండ: మహిళలను కోటీశ్వరులను చేయాలన్నది సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం అని మంత్రి సీతక్క అన్నారు. హనుమకొండలోని కేయూలో రూ.68 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కారు ఒకటో తేదీనే వేతనాలు ఇస్తోందని తెలిపారు. వివరాలు 2లో

### కార్యకర్తలకు, అభిమానులకు, వాలంటీర్లకు

## కూడా ఒకటే చెబుతున్నా: సీఎం జగన్

మేదరమెట్లలో సిద్ధం సభ
సీఎం జగన్ వాడివేడి ప్రసంగం
గత టీడీపీ మేనిఫెస్టోపై తీవ్ర విమర్శలు
ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆరోపణ

వివరాలు 2లో

మేదరమెట్ల సిద్ధం సభలో సీఎం జగన్ విపక్ష నేతలపై ధ్వజమెత్తారు. తనను ఎదుర్కోలేక పొత్తులు పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 2014లోనూ ఇలాగే ముగ్గురూ కలిసి వచ్చారని, మేనిఫెస్టోపై ఫొటోలు వేసుకున్నారని, ఆ మేనిఫెస్టోపై చంద్రబాబు సంతకం పెట్టారని సీఎం జగన్ వెల్లడించారు.



# కార్యకర్తలకు, అభిమానులకు, వాలంటీర్లకు కూడా ఒకటే చెబుతున్నా: సీఎం జగన్

**మేదరమెట్లలో సిద్ధం సభ**

**సీఎం జగన్ వాడివేడి ప్రసంగం**

**గత టీడీపీ మేనిఫెస్టోపై తీవ్ర విమర్శలు**

**ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆరోపణ**

**మేదరమెట్ల సిద్ధం సభలో సీఎం జగన్ విపక్ష నేతలపై ధ్వజమెత్తారు. తనను ఎదుర్కోలేక పొత్తులు పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 2014లోనూ ఇలాగే ముగ్గురూ కలిసి వచ్చారని, మేనిఫెస్టోపై ఫొటోలు వేసుకున్నారని, ఆ మేనిఫెస్టోపై చంద్రబాబు సంతకం పెట్టారని సీఎం జగన్ వెల్లడించారు.**



"రైతులకు రుణమాఫీపై మొదటి సంతకం చేస్తాను, డ్వాక్రా సంఘాల రుణాలన్నీ పూర్తిగా రద్దు చేస్తాము, మహిళల రక్షణకు ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఏర్పాటు చేస్తాము, ఆడబిడ్డ పుట్టిన వెంటనే మహాలక్ష్మి పథకం కింద రూ.25 వేలు బ్యాంక్ అకౌంట్లో జమ చేస్తాము, ఇంటింటికీ ఒక ఉద్యోగం, ఉద్యోగం ఇవ్వలేకపోతే ఉపాధి, ఉద్యోగం, ఉపాధి కల్పించలేకపోతే ఉద్యోగం వచ్చేదాకా నెలకు రూ.2 వేలు నిరుద్యోగ భృతిగా ఇస్తాము, అర్హులందరికీ మూడు సెంట్ల స్థలం, రాష్ట్రాన్ని సింగపూర్ ను మించిపోయేలా అభివృద్ధి చేస్తాము, ప్రతి నగరంలో హైటెక్ సిటీ నిర్మిస్తాము... ఇదీ ఆనాడు చంద్రబాబు కూటమి మేనిఫెస్టో.

ఇందులో చంద్రబాబు ఫొటో ఉంది, దత్తపుత్రుడి ఫొటో ఉంది, చంద్రబాబు ఇప్పుడు ఢిల్లీ వెళ్లి పొత్తులోకి తీసుకువచ్చిన మోదీ గారి ఫొటో కూడా ఉంది. కానీ ఇందులో ఇచ్చిన హామీలు ఏవైనా అమలు అయ్యాయా అని అడుగుతున్నా. ప్రత్యేక హోదా హామీ అమలైందా అని అడుగుతున్నా.

ఇలా ఒక్క హామీ కూడా అమలు చేయకుండా, మళ్లీ పొత్తు అంటూ చేయి కలిపి ఇదే డ్రామా ఆడేందుకు, మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారు. చంద్రబాబు పొత్తు వల్ల ఎవరికైనా ప్రయోజనం కలిగిందా? వీళ్లు ప్రజలకు మంచి చేయకపోగా, ప్రజలకు మంచి చేస్తున్న జగన్ ను టార్గెట్ చేయడమే వీళ్ల ఏకైక అజెండాగా కనిపిస్తోంది.

చంద్రబాబుకు అధికారం ఎందుకు కావాలంటే... దోచుకోవడానికి, పంచుకోవడానికి. మీ బిడ్డకు అధికారం ఎందుకు కావాలో తెలుసా... ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వులు చూడడానికి... చనిపోయిన తర్వాత కూడా ప్రతి పేదవాడి ఇంట్లో మీ బిడ్డ ఫొటో ఉండాలి... అందుకే మీ బిడ్డకు అధికారం కావాలి. మంచి చేయడం కోసం మీ బిడ్డ పరితపిస్తున్నాడు.

కార్యకర్తలకు, అభిమానులకు, వాలంటీర్లకు కూడా ఒకటే చెబుతున్నా. ఇన్ని పదవులు, ఇన్ని హోదాలు భారతదేశంలో మరే ఇతర పార్టీలు కూడా ఇవ్వలేదు. మన పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త, ప్రతి అభిమాని, ప్రతి వాలంటీర్ అందరూ కూడా నా కుటుంబ సభ్యులే. వారికి కచ్చితంగా మంచి జరుగుతుంది... వారికి మంచి జరిగేందుకే మీ బిడ్డ ఉన్నాడు.

త్వరలోనే వైసీపీ మేనిఫెస్టో తీసుకువస్తున్నాం. చేసేదే చెప్పాం... చెప్పామంటే చేస్తాం. మీ అన్న మాట ఇస్తే తగ్గేదే లే. ఫ్యాన్ ఇంట్లోనే ఉండాలి, సైకిల్ ఇంటి బయటే ఉండాలి, తాగేసిన టీ గ్లాసు సింకులోనే ఉండాలి. చంద్రబాబుకు ఓటేయడం అంటే చంద్రముఖిని ఇంటికి తెచ్చుకున్నట్టే. రంగురంగుల హామీలు ఇచ్చే చంద్రబాబు కావాలా... ప్రతి ఇంటికీ మంచి చేసే మీ బిడ్డ కావాలా... మీరే నిర్ణయించుకోండి" అంటూ సీఎం జగన్ ప్రసంగించారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్

## - ఈ ఏడాది జూన్ ఒకటి నుంచి కొత్త జీతాలు అమల్లోకి
## - రిటైర్‌మెంట్ టైంలో వడ్డీలేకుండా బకాయిల చెల్లింపు
## - ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



–ముషీరాబాద్:

టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు 2017 నాటి ఫిట్‌మెంట్‌ను 21 శాతంగా నిర్ణయించినట్టు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. పెరిగిన ఫిట్‌మెంట్‌తో కూడిన వేతనాలు ఈ ఏడాది జూన్ ఒకటో తేదీ నుంచి చెల్లిస్తామన్నారు. పేస్కేల్–2017 నుంచి ఇప్పటి వరకు రావల్సిన వేతన బకాయిలను ఉద్యోగుల రిటైర్‌మెంట్ సమయంలో వడ్డీ లేకుండా చెల్లిస్తామని తెలిపారు. హైదరాబాద్‌లోని ముషీరాబాద్ ఆర్టీసీ బస్‌భవన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2017 జనవరి 1వ తేదీ నాటి 31.1 శాతం కరువు భత్యాన్ని 2017 ఏప్రిల్ 1 నుంచి పే స్థిరీకరణలో విలీనం చేస్తామన్నారు. ఈ వేతన సవరణ వల్ల ప్రభుత్వంపై ఏటా రూ.418.11 కోట్ల ఆర్థికభారం పడుతుందని చెప్పారు. పేస్కేల్–2017తో సర్వీసులో ఉన్న 42,057 మంది ఉద్యోగులు, 2017 ఏప్రిల్ 1 నుంచి పదవీ విరమణ చేసిన 11,014 మంది ఉద్యోగులు%ొ%మొత్తంగా 53,071 మందికి ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని వివరించారు. ప్రతిపక్షాలు ఆర్టీసీపై విష ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామనీ, ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బస్సుల రంగులు వేసి నడుపుతున్నారనే అవాస్తవ ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని కోరారు. మహాలక్ష్మి పథకం వల్ల ఆటో కార్మికులకు కొంత అన్యాయం జరిగిందనీ, వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రయత్నిస్తామన్నారు. శవాల మీద పేలాలు ఏరుకునే విధంగా బీఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రులు ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఆటో కార్మికులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కానీ తమను మాత్రం రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా 3 నెలల్లో 25 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారని తెలిపారు. అందుకు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు కృతజ్ఞతలు తెలపాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్‌ను వాడుకున్నారనీ, బాండ్స్ విషయంలోనూ కొన్ని ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. ఆర్టీసీ సంస్థను నష్టాల నుంచి ప్రాఫిట్ ఓరిఎంటేషన్ వైపుగా తీసుకెళ్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టిన తర్వాత ప్రయాణికుల సంఖ్య దాదాపు 50 శాతం పెరిగిందని.. రద్దీకి అనుగుణంగా త్వరలోనే నూతన బస్సులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. సమావేశంలో రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రోళ్ల బూట్లు నాకి రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు: కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు

**సీఎం రేవంత్ రెడ్డి,**

**మధ్య మాటల యుద్ధం**

**దమ్ముంటే రేవంత్ రెడ్డి మల్కాజిగిరిలో పోటీ చేయాలన్న కేటీఆర్**

**ఇద్దరిలో మగాడు ఎవరో తేల్చుకుందాం అంటూ సవాల్**



సీఎం రేవంత్ రెడ్డి, విపక్ష నేత కేటీఆర్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. రేవంత్ రెడ్డికి దమ్ముంటే మల్కాజిగిరిలో పోటీ చేయాలని కేటీఆర్ మరోసారి సవాల్ విసిరారు.

కామారెడ్డి నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి తన సవాల్ ఎందుకు స్వీకరించడంలేదని ప్రశ్నించారు. మల్కాజిగిరిలో ఇద్దరం పోటీ చేద్దాం... మనిద్దరిలో మగాడు ఎవరో తేలిపోతుంది అని కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల్లో గెలిస్తేనే మగాడా... ఓడిపోతే మగాడు కాదా?... అలాగైతే రేవంత్ రెడ్డి నా సవాల్ ను స్వీకరించాలని అన్నారు. "మా నాన్న పేరు కేసీఆర్... ఉద్యమం చేసి రాజకీయాల్లోకి వచ్చిన వాడ్ని నేను. ఐదుసార్లు ఎమ్మెల్యేగా నెగ్గాను. రేవంత్ రెడ్డిలా తప్పుడుదారుల్లో రాలేదు. ఆంధ్రుల బూట్లు నాకి, పార్టీ మారి ముఖ్యమంత్రి అయింది రేవంత్ రెడ్డే. ముఖ్యమంత్రి పదవిలో ఉన్నప్పుడు హుందాగా వ్యవహరించడం నేర్చుకోవాలి... రేవంత్ ఇకనైనా చిల్లర మాటలు కట్టిపెట్టాలి" అని కేటీఆర్ హితవు పలికారు.

కాంగ్రెస్ పార్టీ అసంబద్ధమైన హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. రైతులకు ఇచ్చిన మాట నిలుపుకోలేకపోతే నీ భరతం పట్టడం ఖాయం అని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు.

యువతుల వివాహ సమయంలో తులం బంగారం ఇస్తామని రేవంత్ ఎన్నికల వేళ చెప్పాడని, ఇంతవరకు తులం బంగారం ఇవ్వనేలేదని, ఇంకా కేసీఆర్ అమలు చేసిన కల్యాణలక్ష్మి చెక్కులే ఇస్తున్నారని కేటీఆర్ వివరించారు. బంగారం లేదు... మన్ను లేదు... మార్చి 17తో కాంగ్రెస్ పార్టీ 100 రోజుల సినిమా పూర్తవుతుంది... 100 రోజులు పూర్తయ్యాక ఈ కాంగ్రెస్ పార్టీకి ఆడబిడ్డలే బొంద తవ్వుతారు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## బిఆర్‌ఎస్‌తో పొత్తుకు మాయవతి గ్రీన్ సిగ్నల్

తెలంగాణలో బీఆర్ఎస్‌తో పొత్తుకు బీఎస్పీ అధినేత్రి మాయావతి అంగీకారం తెలిపారు. ఈ మేరకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ బీఎస్పీల కూటమి చర్చలపై నిన్న ఏర్పడిన సందిగ్ధానికి బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి కొద్దిసేపటి క్రితమే తెరదించినట్లు ప్రవీణ్ కుమార్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ దేశంలో ఏ కూటమిలో లేనందున, బీఎస్పీకి ఆ పార్టీతో పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో కలిసి పని చేయడానికి మాయావతి అంగీకరించారని స్పష్టం చేశారు. త్వరలోనే బీఆర్ఎస్ %--% బీఎస్పీ పొత్తు విషయంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో జరిగే తదుపరి సమావేశానికి బీఎస్పీ ఎంపీ రాంజీ.. బెహన్ జీ దూతగా హాజరు కానున్నట్లు ఆర్ఎస్పీ పేర్కొన్నారు.

## యూపీలో మోదీ పర్యటన%ొ% 15 విమానాశ్రయ ప్రాజెక్టులు ప్రారంభం

ప్రధాని మోదీ ఇవాళ ఉత్తరప్రదేశ్‌లో పర్యటించారు. ఇందులో భాగంగా ఆయన రూ. 9,800 కోట్ల విలువైన 15 విమానాశ్రయ ప్రాజెక్టులను ప్రారంభించారు. ఇందులో 12 కొత్త టర్మినల్ భవనాలు కూడా ఉన్నాయి. అజంగఢ్‌లో జరిగిన బహిరంగ ర్యాలీలో మోడీ.. పూణె, కొల్హాపూర్, గ్వాలియర్, జబల్‌పూర్, ఢిల్లీ, లక్నో, అలీగఢ్, అజంగఢ్, చిత్రకూట్, మొరాదాబాద్ విమానాశ్రయాల్లో కొత్త టర్మినల్ భవనాలు ప్రారంభించారు.

ఇవి కాకుండా అజంగఢ్‌లోని మహారాజా సుహెల్‌దేవ్ స్టేట్ యూనివర్శిటీని కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మోడీ, ఈ ప్రారంభోత్సవాలను రాబోయే సార్వత్రిక ఎన్నికల దృష్టితో చూడొద్దని, 2047 నాటికి అభివృద్ధి చెందే దేశ ప్రయాణంలో భాగంగా చూడాలన్నారు.

'ఆధునిక మౌలిక సదుపాయాల పనులు చిన్న నగరాలకు కూడా విస్తరించాలి. మెట్రో నగరాల తరహాలోనే చిన్న నగరాలు కూడా అభివృద్ధి చెందాలి. తాము ప్రణాళిక ప్రకారం టైర్2, టైర్2 నగరాలను అభివృద్ధి చేస్తున్నట్టు, ఇది సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్‌కు నిదర్శనమని' పేర్కొన్నారు.

ఇదే సమయంలో ప్రధాని మోడీ..కడప, హుబ్లీ, బెళగావి విమానాశ్రయాల్లో కొత్త టెర్మినల్ భవనాలకు కూడా వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఏఏఐ రూ.908 కోట్లతో ఈ మూడు టెర్మినల్ భవనాల అభివృద్ధిని చేపట్టనుంది. ఈ కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో పాటు డిప్యూటీ సీఎం ప్రసాద్ మౌర్య, ఇతర నేతలు పాల్గొన్నారు.

## జీవో నంబర్ 3 తెచ్చిందే కేసీఆర్ సర్కారు: సీతక్క

హనుమకొండ: మహిళలను కోటీశ్వరులను చేయాలన్నది సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం అని మంత్రి సీతక్క అన్నారు. హనుమకొండలోని కేయూలో రూ.68 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కారు ఒకటో తేదీనే వేతనాలు ఇస్తోందని తెలిపారు. కాంగ్రెస్ సర్కారు మహిళలను అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తోందని చెప్పారు.'ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత అనవసరంగా విమర్శలు చేస్తున్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే తాను సీఎం కావాలని ఆమె భావించారు. పార్టీ ఓటమితో ఆశలన్నీ గల్లంతయ్యాయి. మహిళలను కాంగ్రెస్ నుంచి దూరం చేయాలని కవిత యత్నిస్తున్నారు. జీవో నంబర్ 3కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. అసలు ఆ జీవో ఇచ్చిందే కేసీఆర్ సర్కారు అన్నారు. బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం బంద్ చేసి.. నిర్మాణాత్మక విపక్షంగా పనిచేయాలి' అని సీతక్క తెలిపారు

## ఇండోనేషియాలో భారీ వరదలు.. 21 మంది మృతి




హైదరాబాద్: ఇండోనేషియాలోని పశ్చిమ సుమత్ర ప్రాంతంలో ఇటీవల భారీ వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. వరదలతో పాటు చాలా చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దాదాపు 70,000 మంది నిరాశ్రయులయ్యారు. 21 మంది ప్రాణాలు కోల్పోగా.. ఏడుగురు గల్లంతయ్యారు. ఈ విషయాన్ని ఆ దేశాధికారులు ఆదివారం వెల్లడించారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గురువారం నుంచి పడాంగ్ సహా మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో దాదాపు 200 ఇళ్లు నేల మట్టమయ్యాయి. పలు చోట్ల వంతెనలు, రోడ్లు దెబ్బతిన్నాయి. కొండచరియలు కూలడంతో చాలా మార్గాలు మూసుకుపోయాయి.

## 15వ తేదీలోగా ఇద్దరు ఎలక్షన్ కమిషనర్ల నియామకం




**భారత ఎన్నికల కమిషన్‌లో ఇద్దరు కమిషనర్ల నియామకం ఈనెల 15వ తేదీలోగా జరుగనుంది. అనుప్ చంద్ర పాండే పదవీవిరమణ చేయడం, అరుణ్ గోయెల్ అనూహ్యంగా శనివారంనాడు రాజీనామా చేయడంలో ఈ రెండు ఖాళీలు ఏర్పడ్డారు.**

**15వ తేదీలోగా ఇద్దరు ఎలక్షన్ కమిషనర్ల నియామకం**

న్యూఢిల్లీ: భారత ఎన్నికల కమిషన్ లో ఇద్దరు కమిషనర్ల నియామకం ఈనెల 15వ తేదీలోగా జరుగనుంది. అనుప్ చంద్ర పాండే పదవీవిరమణ చేయడం, అరుణ్ గోయెల్ అనూహ్యంగా శనివారంనాడు రాజీనామా చేయడంలో ఈ రెండు ఖాళీలు ఏర్పడ్డారు. దీంతో ఇద్దరు ఎలక్షన్ కమిషనర్ల నియామకానికి కసరత్తు జరుగుతున్నట్టు కమిషన్ వర్గాల సమాచారం. లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్, మేలో జరగాల్సి ఉండటం, ఈనెల 15వ తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుందని అంతా భావిస్తున్న తరుణంలో అరుణ్ గోయెల్ రాజీనామా సంచలనమైంది.

## ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలిఉద్యమకారుల ఫోరం



యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 10 వలిగొండ . ప్రజా గొంతుక. ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం. సమైక్య పాలకుల చేతిలో కేసులపాలై అనేక బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణలో నేటి వరకు ఉద్యమకారులకు న్యాయం జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు న్యాయం చేసి గుర్తింపు కార్డు ఇవ్వాలని వలిగొండ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్. ప్రధాన కార్యదర్శి. బొడిగె.సుదర్శన్. .ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు అనేక త్యాగాల తోటి బలిదానాలతోటి వచ్చిన తెలంగాణలో ఉద్యమకారులకు అమరుల కుటుంబాలకు న్యాయం జరగలేదని అందుకే ఉద్యమకారులు గత ప్రభుత్వాన్ని బండకేసి కొట్టారని. కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి ప్రభుత్వ ఏర్పాట్లు కీలకపాత్ర వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి న్యాయం చేయాలని వారు కోరారు ఈ సమావేశంలో మల్లం వెంకటేశం .గంధ మల్ల. మల్లమ్మ. మంటి రమేష్. హైట్ పాముల పుష్ప. కదిరెని .స్వామి మట్టి లింగం మంటి. శంకర్. తదితరులు పాల్గొన్నారు

## మూడు రోజులు సెలవు దినం కావడంతో రెచ్చిపోయిన అక్రమ నిర్మాణాలు దాడులు



### క్రింది స్థాయి అధికారులు చెప్పినా వినని వైనంఏం చేసుకుంటారో చేసుకోండి అని అధికారుల పై బరితెగింపు

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మార్చ్ 10

అమీన్పూర్ మున్సిపాలిలో అక్రమ నిర్మాణాలు జోరు అందుకున్నాయి. మహాశివరాత్రి రెండో శనివారం ఆదివారం మూడో రోజు సెలవు దినం కావడంతో రెచ్చిపోతున్న అక్రమార్కులు అమీన్పూర్ సర్వేనెంబర్ 576 పట్టా భూమి లో సుమారు 0.30 గుంటలో పుట్టగొడుగుల్లాగా అక్రమణాలు జరుగుతున్నాయి. కోర్టు పరిధిలో కేసు ఉన్న భూమి లో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన ఎటువంటి ఫలితం లేదు అని యజమాని వాపోయాడు. అధికారులు చెప్పిన కూడా వినకుండా అక్రమ నిర్మాణం దౌర్జన్యం చేస్తున్నారు అని యజమాని వాపోయారు . అధికారులు అక్రమ తొలగిస్తారా లేదా అక్రమ నిర్మాణాలకు సపోర్ట్ చేస్తార వేచి చూడాలి

## మహిళా లోకానికి స్ఫూర్తి సావిత్రిబాయి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ఆధునిక సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఇందుకు ప్రధానంగా సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకుని ఉద్యోగం చేస్తున్న ప్రతి మహిళ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని వారు చేసిన అనేక కార్యక్రమాలను నేటి మహిళలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వరంగల్ జిల్లా నెక్కొండ ఎం ఈ ఓ రత్నమాల, అన్నారు భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా ఆమె ఎందరో అణగారిన, వర్గాలకు, మహిళలకు ఆనాడే విద్యను అందించిన ప్రధాత అని నేటి సమాజంలో మహిళలు చదువు ఉద్యోగాలు చేస్తున్నారంటే ఆనాడు ఆమె ఎంతో కష్టనష్టాలకు ఓర్చుకొని మహిళలకు విద్యను నేర్పిస్తూ నేర్చుకోవాలని పిలుపునివ్వడంతోనే ఇంత చైతన్యం వచ్చిందని ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయురాలు, మహిళా మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యవర్గంలో గాదె మహిపాలుకు చోటు



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల బీజేపీ అధ్యక్షులు గాదె మహిపాల్ కు బిజెపి జిల్లా కార్యవర్గంలో నాకు అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు కొకట్ మాధవరెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు,కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతీ కిరణ్ బునేటి, మాజీ జిల్లా ప్రధానకార్యదర్చి గణపురం వెంకటయ్య గౌడ్ కు ప్రతేకంగా ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో పార్టీలో బాధ్యతగా పనిచేయటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.అదేవిధంగా వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపులకు కృషి చేస్తానని పేర్కొన్నారు.మండల అధ్యక్షులుగా పనిచేసిన నాకు సహకరించిన మండలంలోని ప్రతి బీజేపీ పార్టీ కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్ఎఫ్ ఐ డబ్ల్యూ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ /మార్చి 10/



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం) సిపిఐ (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ) మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో 2024 మార్చి 10 మంగళవారం అశోక్ నగర్ కాలనీలో సావిత్రిబాయి పూలే 191 వ వర్ధంతి జరుపుకోవడం జరిగినది,మహిళల విద్యాభివృద్ధి కొరకై మహిళల హక్కుల కోసం నిరంతరం కృషిచేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు , ఈ సందర్భంగా కరిష రత్నకుమారి మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడిచినప్పటికీ మహిళలకు సమాన పనికి సమాన వేతనం రాజకీయ రంగం వ్యాపార రంగంలో చట్టసభలలో మహిళా జనాభా ఆధారితంగా 50% రిజర్వేషన్లు అందాల్సి ఉండగా కేవలం 10 శాతం రిజర్వేషన్లు కల్పించి పాలకులు మహిళలని ఆదుకున్నట్లుగా సభలలో చెప్పుకోవడం బాధాకరమైన విషయం,ముందు తరంలో ఉన్న మహిళల ను ఇంటి నుంచి బయటికి వెళ్ళనిచ్చేవారు కాదు ఆడవారు,చదువుకోవడం, ఇంటినుండి బయటకి వెళ్లడం మహాపాపంగా భావించేవారు , వారికి చదువుకోవాలని ఉన్న అప్పటి తరం వారు చదవనిచ్చేవారు , ఆనాటి పుణ్యమూర్తి బిసి నేత జ్యోతిరావు పూలే మహిళలను ప్రయోజకులుగా చేయాలని, వారిని కష్టాల్లో నుండి బయటికి తేవాలనే భావంతో వారి సతీమణి సావిత్రిబాయి పూలే కు ఇంట్లోనే చదువు నేర్పి ఆమెలో ధైర్యం నింపి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా ఎంతోమంది మహిళలకు బాలికలకు చదువు నేర్పి వారిలో ధైర్యం నింపిన మహానుభావురాలు, ఆమే దయవల్ల ఈరోజు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ మగవారితో సమానంగా అన్ని రంగాలలో మెప్పు పొంది ఎవరెస్ట్ శిఖరాలను అధిరోహించి అవార్డులు తీసుకున్న మహిళలు ఎంతో మంది ఉన్నారు, సావిత్రిబాయి పూలేను మరచి పోకుండా రాబోయే తరం వారికి గుర్తుండేలా సావిత్రిబాయి పూలే చరిత్రలు చెబుతూ వారి వర్ధంతి , జయంతి ,లు అన్ని రంగాలలో ఉన్న మహిళలు అందరూ జరుపుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము, అలాగేజ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, విగ్రహాన్ని ప్రతిష్టించాలని కోరుకుంటున్నము, ఆనాటి పెద్దలు ఆడపిల్ల బయటికి వెళ్తే అపచారం అన్నట్లుగా ఉండేవారు సావిత్రిబాయి పూలే విద్య నేర్పడానికి పాఠశాలకు వెళుతున్న సమయంలో ఆమెపై ఉమ్ము వేయడం, పేడ తో చల్లడం పాఠశాలకు వెళ్ళవద్దని, అనేక విధాలుగా ఆమెను ఇబ్బంది పెట్టినప్పటికైనను లెక్కచేయకుండా ఆమె భర్త నేర్పిన విద్యుతో, ధైర్యంతో, తోటి, బాలికలకు,మహిళలకు, విద్య, ధైర్యం, నేర్పి ప్రయోజకులను చేసిన సావిత్రిబాయి పూలే కి గణ నివాళులర్పించడం జరిగినది, ఈ కార్యక్రమంలో, కరిష రత్నకుమారి, షాహిన్, షమీమ్,ఆర్ఎంపీ డాక్టర్ కనక, రహీముక్తినిస, ఆసిఫా, అశ్రప్, యాకుబ్బి, తదితరులు పాల్గొన్నారు

# పేదింటి కల ఇందిరమ్మ ఇండ్లతో నెరవేరుతున్న వేళ ..!

### -బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం



పేదింటికలను సీఎం రేవంత్ రెడ్డి నెరవేరుస్తున్నారని బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి అన్నారు. మండల పట్టణ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన కొమ్మూరి ప్రతాపరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నేడు భద్రాచలం వేదికగా ఇందిరమ్మ ఇల్లు పథకాన్నిసీఎంరేవంత్రెడ్డిప్రారంభించబోతున్నారని తెలియజేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందని ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా వెంటనే నాలుగు పథకాలు అమలు చేసి మరో పథకం ఇందిరమ్మ ఇండ్లు పథకం అమలు చేస్తూ పేదింటికలను నెరవేరుస్తుందని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతోగెలిపించుకోవడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## శ్రీ ఓంకారేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి

ప్రజాగొంతుక,చౌడాపూర్:



మండలంలోని మందిపాల్ గ్రామంలో శివరాత్రి పండగ సందర్భంగా నిర్వహించిన శ్రీ ఓంకారేశ్వర స్వామి ఊరేగింపు, పల్లకి సేవలో పాల్గొని స్వామి వారిని దర్శనం చేసుకున్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి.ఈ కార్యక్రమం లో మఠం రాజశేఖర్,శివశంకర్,మండల అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్,వికారాబాద్ జిల్లా డీసీసీ ఉప అధ్యక్షులు భీమ్ రెడ్డి,పిఎసిఎస్ కులకచర్ల ఛైర్మెన్ మొగులయ్య,బ్లాక్ బి అధ్యక్షులు భారత్ కుమార్,సాయి,పుల్లప,శివ దర్శన్,బుచ్చయ్య,మందిపల్ గ్రామ ప్రజలు,చౌడాపూర్ మండల ప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ తో పొత్తుకు అంగీకరించిన మాయావతి కి ధన్యవాదాలు.తడికల శివకుమార్.

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గతకొద్ది రోజులుగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఎస్పీ,బిఆర్ఎస్ పొత్తుపై వస్తున్న తప్పుడు వార్తలన్నింటినీ పటాపంచలు చేస్తూ బిఎస్పీ సుప్రీం బెహన్ మాయావతి. తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ కు పొత్తుకు వెల్లే వెసులు బాటు కల్పించారు. బిఆర్ఎస్ ఇండియా కూటమి లో గానీ,ఎన్డియే కూటమిలో గానీ బిఆర్ఎస్ లేనందున ఈ నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర అధ్యక్షులు ప్రవీన్ కుమార్ ట్వీట్టర్ ద్వారా తెలంగాణా ప్రజానీకానికి తెలియ జేశారని,రాష్ట్రం లో బిఎస్పీ ని బలపర్చేందుకు,మాయావతి గారు,డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారు తీసుకున్న నిర్ణయం సరైందని, అందుకు గాను వారిరువురికి ధన్యవాదాలు తెలియ జేస్తున్నానని బిఎస్పీ భద్రాద్రి జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ అన్నారు. త్వరలోనే సీట్ల పంపకాల చర్చలకు కేంద్ర ప్రతినిధుల బృందం వచ్చి కెసిఆర్ తో భేటీ అవుతారని అన్నారు.

## జాతీయ ఎస్సి కమీషన్ మెంబర్ గా వడ్డేపల్లి రాంచందర్ ఎంపిక



### శుభాకాంక్షలు తెలిపిన బిజేపి నాయకులు కందుల సంధ్యారాణి

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి :

జాతీయ ఎస్.సి కమీషన్ మెంబర్ గా నియమితులైన బిజేపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాంచందర్ కి శుభాకాంక్షలు తెలియజేసారు బిజేపి రామగుండం నియోజకవర్గం ఇంచార్జి కందుల సంధ్యారాణి. ఎన్.టి.పి.సి లోని బి.ఎమ్మె.స్ అనుబంధ కార్మిక సంఘ కార్యాలయంలో ఈ రోజు మర్యాధపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు తోట కుమారస్వామి,కందుల పొచం,సత్యనారాయణ రెడ్డి,సాగర్ రాజు,జక్కుల ప్రవీణ్,ఓదెల సుమంత్, శోభారాణి,పద్మ తదితరులు పాల్గోన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి.



### -ఎంపీటీసీ చెలిమిల్ల ఆనంద్

కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ :

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రం హరిజన వాడలో స్థానిక ఎంపీటీసీ చెలిమిల్ల ఆనందం ఆధ్వర్యంలో ఎస్సి కాలనిలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామాలలో సీసీ రోడ్లు వేసి గ్రామ ప్రజల కళ్ళలో వెలుగులు నింపాలని ఈ సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినారని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని కొనియాడారు. గ్రామాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతొ ఎన్ఆర్జిఎస్ నిధుల ద్వారా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో ఉన్న ప్రజల సమస్యలను తెలుకొని వాటిని పరిష్కరించడం ప్రజా ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శులు కొడుదుటి భాను, నాగని మురళి,పోతగల్ల అడివయ్య, భీమయ్య, వెంకటయ్య, దొమ్మ గణేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



ప్రజాగొంతుక/హుజురాబాద్/జమ్మికుంట

**జమ్మికుంట, మార్చి 10 (ప్రజాగొంతుక న్యూస్)**

వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షురాలు మురికి పూర్ణిమ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో డాక్టర్ హేమలత, వావిలాల కొత్తూరు జయశ్రీ, వికారాబాద్ ప్రవచన రత్న బిరుదాంకితురాలు, గీతా ప్రచారకురాలు విశ్వహిందూ పరిషత్ జిల్లా మాతృ శక్తి సంయోజక భాగ్యలక్ష్మి, ఫార్మర్ ఆర్గానిక్ ఫార్మింగ్ ఆదర్శ రైతు అవార్డు గ్రహీత చాలా స్వరూప, కొత్తపల్లి డాక్టర్ వాణి, పెల్లి అరుణాదేవి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ డాక్టర్ జంధ్యం మాధవి, ఆదర్శ రైతు ఆస్కార్ అవార్డు గ్రహీత, వాసవి వనిత క్లబ్ సెక్రటరీ యాంసాని భాగ్యలక్ష్మి, ట్రెజరర్ మాడిశెట్టి రేవతి, గర్రెపల్లి అరుణాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ సభ్యులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు.

# మేడ్చల్ కండ్లకోయ లో ప్రజా దీవెన సభ...



## ప్రజా దీవెన సభలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి..


ప్రజా గొంతుక న్యూస్/మేడ్చల్ మల్కాజ్గిరి/బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్

మేడ్చల్ కండ్లకోయలో జరిగిన ప్రజా దీవెన సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి గత ప్రభుత్వం చేసిన ప్రజావ్యతిరేక విధానాల వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వారి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలను ఇప్పటికే 4 అమలు చేశామని మరియు త్వరలోనే ఇంకా మిగిలిన గ్యారంటీలు అమలు చేసే దిశలో ప్రభుత్వం కార్యాచరణ చేస్తుందని అన్నారు, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి అభ్యర్థిని అత్యధిక మెజారిటీగాతో గెలిపించడానికి ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికునిలా పని చేయాలని ఆదేశించారు. కాంగ్రెస్ చేపడుతున్న ప్రతి ఒక్క కార్యక్రమాన్ని ప్రతి ఇంటికీ చేరే విధంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలనీ దిశానిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐటీ శాఖామాత్యులు మరియు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలంగాణ వ్యవసాయశాఖమాత్యులు మరియు మల్కాజ్గిరి పార్లమెంటరీ ఎన్నికల ఇంచార్జి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ బీసీ వెల్ఫేర్శాఖామాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్, వేంనరేందర్ రెడ్డి, చిన్నారెడ్డి, మధుయాష్కీ గౌడ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, మెదక్ ఎమ్మెల్యే రోహిత్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి,



కుత్బుల్లాపూర్ నియోజవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, వజ్రేష్ యాదవ్, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, పున్నారెడ్డి, జ్యోత్స్నా శివారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, %చీూఖ×% నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబెర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కు శుభాకాంక్షల వెల్లువ



ప్రజా గొంతుక /ఉప్పల్ ప్రతినిధి:

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కి డివిజన్ లో ని హై కోర్ట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శాలువతో సత్కరించి కేక్ కట్ చేయించి శుభాకాంశాలు తెలిపారు.అనంతరం స్టాండింగ్ కమిటీ మెంబర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ డివియన్ ప్రజల ఆశీర్వాదం తో కార్పొరేటర్ గా నాకు అవకాశం కల్పించిన డివిజన్ ప్రజలకు అనునిత్యం రుణపడి ఉంటానని తెలిపారు.డివిజన్ అభివృద్ధి కోసం మూడు సంవత్సరాల కాలం లో సుమారు 70 కోట్ల నిధులు వెచ్చించి డివిజన్ అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు, ఇపుడు బి ఆర్ ఎస్ పార్టీ , మేయర్ విజయ లక్ష్మి , ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి మరియు డివిజన్ ప్రజల ఆశీర్వాదం తో స్టాండింగ్ కమిటీ మెంబర్ గా అవకాశం లభించిందని కొనియాడుతూ డివిజన్ లోనీ పెద్ద చిన్న సమస్యలతో పాటు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు సర్కిల్ లోని సమస్యలను కూడా జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సమావేశాలలో ప్రస్తావించి పరిష్కరించే దిశ గా ప్రయత్నం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమములో హై కోర్ట్ కాలనీ అదేక్షకార్యదర్శులు డా.కె. కేశవ్ రావు, మధుసూదన్ రాజు ,సభ్యులు అంజిరెడ్డి , సీత రామ్ ,యోగేంద్ర రెడ్డి, సద్గుణ , అరుణ ,సరోజ ,చంద్రిక ,జోష్నా ,పుష్పలత, ముగ్ధ,నవీన,లావణ్య ,మొదలగు వారు పాల్గొన్నారు

## పాలకుర్తిలో 1.60 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం లోని ప్రధాన రహదారి అయినా బసంత నగర్ తెలుగు మీడియం స్కూల్ నుండి తక్కలపల్లి సమ్మక్క గద్దెల వరకు ప్రజల సౌకర్యార్థం రవాణా వ్యవస్థ ఎప్పుడు సౌకర్యవంతంగా ఉండాలని ఒక మంచి ఆలోచనతోని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ డి.ఎం.ఫ్.టి నిధులనుండి 1.60 కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగినది.రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎక్కడ కూడా పల్లెలను పట్టించుకున్న పాపాన పోలేదని పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని పల్లె ప్రాంతాలు కూడా పట్టణ ప్రాంతాలకు దీటుగా అభివృద్ధి చెందాలని పల్లెల అభివృద్ధి కొరకు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అభివృద్ధి దేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తున్నదని 6 గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయబోతున్నామని రాబోయే రోజుల్లోమరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ రాజ్ ఠాగూర్ కి స్వాగతం పలికిన అనంతరం వారిని శాలువాతో సన్మానించిగౌరవ వందనం తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఐసిఐ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన విధానం ప్రకటించాలి

## నిధులు కేటాయించి ,అభివృద్ధి పరచాలి. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ఉద్ఘటన.

ప్రజా గొంతుక న్యూస్ /మార్చి 10/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం )జిల్లాకు మొదటిసారిగా వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సిపిఎం జిల్లా కమిటీగా స్వాగతం చెబుతున్నామన్నారు. అదే సందర్భంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం స్పష్టమైన హామీలు ఇవ్వాలనీ, ఆచరణాత్మకమైన పాత్ర పోషించేలా నిధులు కేటాయించాలని భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా మంచికంటి భవన్లో నేడు జరిగిన విలేకరుల సమావేశంలో లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడారు .

జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసినప్పటికీ, సరైన సౌకర్యాలు, సంబంధిత వైద్య పరికరాలు లేవని సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు సరిగా లేకపోవడం, ఉన్న డాక్టర్లతో వైద్యం అందేలా కృషి చేస్తున్నప్పటికీ ఫలితాలు రాకపోవడం వల్ల సామాన్య ప్రజలు అనేక సమస్యలు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య పరికరాలు ,డాక్టర్ల సంఖ్యను పెంచి , సిబ్బందిని కూడా సమకూర్చి అభివృద్ధి చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఈ జిల్లాలోని వైద్యం అందుబాటులో వచ్చే విధంగా జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరారు. షెడ్యూల్లో పరిశ్రమలలో కనీస వేతనం అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . పరిశ్రమలకు కేంద్రంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉందని అసంఘటిత కార్మిక వర్గానికి అండగా నిలబడి కనీస వేతనాలు అమలు అయ్యేలా ప్రకటన చేయాలని ఆయన అన్నారు . అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు, డబల్ బెడ్ రూమ్ లు అందేలా సమగ్రమైన ఆచరణాత్మకమైన హామీ ఇవ్వాలని కోరారు. విలేకరులకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని నేటికి కేటాయించలేదని వెంటనే విలేకరులకు ఇంటి స్థలాలు ఇచ్చి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఇప్పటికే ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలులో నిర్లక్ష్యం వహించారని అందుకే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు . ప్రస్తుత



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేసే పనులే చెప్పాలని చెప్పినవి కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఐఏఎం ఏర్పాటు కోసం కృషి చేయాలని అన్నారు .అధికంగా ప్రాజెక్టులు కలిగిన మన జిల్లాకు తగిన నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న పోడు సాగుదారులు 84 వేల మంది రెండు లక్షల 90 వేల పైచిలుకు ఎకరాలకు దరఖాస్తు చేసుకోగా ,50వేల మందికి ఒక లక్ష యాభై వేల ఎకరాలు భూమికి పట్టాలు ఇచ్చారని మిగతా వాటికి హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. పోడు భూముల సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలి అన్నారు. తునికాకు సేకరణలో రాష్ట్ర మొత్తం 119 కేంద్రాలు ఉంటే కేవలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 27 కేంద్రాలలు ఉన్నాయని, తుని కాక సేకరణ పనులు ప్రారంభించాలని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉన్న బైపాస్ రోడ్డు ను వెంటనే పూర్తి చేయాలని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి, ప్రజల ప్రాణాలని కాపాడాలని అన్నారు. సీతారాం ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి రైతులందరికీ నీరు అందేలా చేయాలని కోరారు.హామీలు అమలు నిర్దిష్ట సమయంలో అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని యెడల సిపిఎం పార్టీ అధ్వర్యంలో ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు.

ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ పాల్గొన్నారు

## యాదాద్రిని చూసి భద్రాద్రిని అభివృద్ధి చెయ్యాలి :రమేష్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి



యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకుని భద్రాచలం వస్తున్నా సీఎం రేవంత్ రెడ్డి భద్రాద్రి ని సైతం యాదాద్రి లా అభివృద్ధి చెయ్యాలని బిఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ కోరారు . భద్రాద్రి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం టెండర్ ప్రక్రియ చేపట్టిన కరకట్ట పనులు త్వరితగతిన పూర్తి చెయ్యాలని కోరారు ముంపు నుంచి భద్రాద్రి ని కాపాడాలని భద్రాచలం నుండి విడిపోయిన ముంపు మండలాలను తిరిగి తెలంగాణ లో కలపాలని లేని పక్షంలో ఐదు గ్రామ పంచాయతీ ల నైనా కలపాలని , భద్రాచలం పట్టణం లో కూరగాయల మార్కెట్ నుండి ఐటీడీఏ వరకు రోడ్డు వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని భద్రాచలం వస్తున్న సీ ఎం ని కోరారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

జమ్మికుంట, మార్చి 10 (ప్రజాగొంతుక న్యూస్) :

వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షురాలు మురికి పూర్ణిమ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో డాక్టర్ హేమలత, వావిలాల కొత్తూరు జయశ్రీ, వికారాబాద్ ప్రవచన రత్న బిరుదాంకితురాలు, గీతా ప్రచారకురాలు విశ్వహిందూ పరిషత్ జిల్లా మాతృ శక్తి సంయోజక భాగ్యలక్ష్మి, ఫార్మర్ ఆర్గానిక్ ఫార్మింగ్ ఆదర్శ రైతు అవార్డు గ్రహీత చాలా స్వరూప, కొత్తపల్లి డాక్టర్ వాణి, పెళ్లి అరుణాదేవి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ డాక్టర్ జంధ్యం మాధవి, ఆదర్శ రైతు ఆస్కార్ అవార్డు గ్రహీత, వాసవి వనిత క్లబ్ సెక్రటరీ యాంసాని భాగ్యలక్ష్మి, ట్రెజరర్ మాడిశెట్టి రేవతి, గర్రెపల్లి అరుణాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ సభ్యులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు.



## ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రయాణికులకు ఇలాంటి దుస్థితి

ప్రజా గొంతుక ప్రతినిధి,డిండి:



అచ్చంపేట నుండి దేవరకొండకు వెళ్లే బస్సులో ప్రయాణికులు విచ్చలవిడిగా ఎక్కడంతో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని బస్సులు పెంచే విధంగా ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలి ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది కలిగించే పథకాల వలన ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు ఆదివారం డిండి మండల కేంద్రంలో దేవరకొండకు వెళ్లే ప్రయాణికులు బస్సులు రాక గంట నుండి వేచి చూస్తున్నా బస్సులు రాకపోవడంతో అచ్చంపేట నుండి దేవరకొండ వెళ్లే బస్సు రావడంతో గంటసేపటి నుండి బస్సులు రాకపోవడం వలన వచ్చిన బస్సులో ఎక్కడానికి కూడా స్థలం లేకపోవడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు.

## జాతీయ ఎస్సి కమీషన్ మెంబర్ గా వడ్డేపల్లి రాంచందర్ ఎంపిక



**శుభాకాంక్షలు తెలిపిన బిజేపి నాయకులు కందుల సంధ్యారాణి**

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

జాతీయ ఎస్.సి కమీషన్ మెంబర్ గా నియమితులైన బిజేపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాంచందర్ కి శుభాకాంక్షలు తెలియజేసారు బిజేపి రామగుండం నియోజకవర్గం ఇంచార్జి కందుల సంధ్యారాణి. ఎన్.టి.పి.సి లోని బి.ఎమ్మె.స్ అనుబంధ కార్మిక సంఘ కార్యాలయంలో ఈ రోజు మర్యాధపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు తోట కుమారస్వామి,కందుల పోచం,సత్యనారాయణ రెడ్డి,సాగర్ రాజు,జక్కుల ప్రవీణ్,ఓదెల సుమంత్, శోభారాణి,పద్మ తదితరులు పాల్గోన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపు.

ప్రజాగొంతుక //ప్రతినిధి// మహేశ్వరం// మార్చి10

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంబరాలలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు.

మహిళా సోదరీమణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు.

మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ నంది హిల్స్ లో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో భాగంగా సంబరాల్లో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు.

ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా మహిళా అభివృద్ధికి తోడ్పడాలని సబితా ఇంద్రారెడ్డి గారు పేర్కొన్నారు.



## బైపాస్ రాళ్ళవాగు బ్రిడ్జి 13 కోట్ల 50 లక్షలతో పనులకు శంకుస్థాపన

### శరవేగంగా అభివృద్ధి పనులకు శ్రీకారం ఇచ్చిన మాట నిలుపుకున్న మంచిర్యాల.ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ ఆదివారం.

మంచిర్యాల పట్టణంలో నియోజకవర్గం ఎమ్మెల్యే. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు రాళ్లవాగు బ్రిడ్జికి రంగపేట ప్రజలు వర్షాకాలం వచ్చిందంటే ఎదుర్కొంటున్న సమస్యలు ఇకనుండి తీరనుంది అలాగే పట్టణంలో దాదాపు 50 కోట్ల బడ్జెట్ తో పలు శంకుస్థాపన చేశారు. నాలుగవ వార్డులోని సాయికుంట లో 48 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో అమృత్ నీటి సరఫరా పైపు లైన్, ట్యాన్క్ నిర్మాణం పదముడున్నర కోట్ల తో రంగంపేట బ్రిడ్జి నిర్మాణం పనులను ప్రారంభించారు. 5కోట్ల 67 లక్షల రూపాయల తో సీసీ రోడ్ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను రంగంపేట వంతెన నిర్మాణం తో రంగంపేట వాసులకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. వర్షా కాలంలో వంతెన మునిగి రాకపోకలు నిలిచిపోయేవని వంతెన నిర్మాణంతో ఆ కష్టాలు తొలగిపోతాయని అన్నారు. అమృత్ నీటి సరఫరా ద్వారా తాగునీరు సరఫరా జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రావుల ఉప్పలయ్య, వైస్ చైర్మన్ సల్ల మహేష్,మున్సిపాల్ కమిషనర్ మారుతి ప్రసాద్,పబ్లిక్ హెల్త్ డి ఈ శ్రీనివాస్, కౌన్సిలర్ లు,కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



## తుమ్మలూరు గ్రామంలో సంవత్సరం గడుస్తున్నా పూర్తి కానీ రోడ్డు పనులు..



ప్రజా గొంతుక//ప్రతినిధి// మహేశ్వరం// మార్చ్10

తుమ్మలూరు గ్రామ యువకుల ఆధ్వర్యంలో శ్రీశైలం హైవేపైన రోడ్డు మార్గాన్ని దిగ్భధం చేసి నిరసన కార్యక్రమం చేయటం జరిగింది..ప్రభుత్వ అధికారుల నుండి, కాంట్రాక్టర్ నుండి, ప్రజాప్రతినిధులు నుండి కూడా ఎలాంటి స్పందన లేకపోవడం దేవుడినే నమ్ముకోవాలని యోచించి యువత అందరూ గ్రామ దేవతలు పోతలింగన్న, బొడ్రాయికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది..శ్రీశైలం హైవే మార్గం నుండి మహేశ్వరం వరకు తుమ్మలూరు గ్రామం మీదుగా రోడ్డు నిర్మించాటానికి గత ప్రభుత్వంలో అనుమతులు పొంది పనులు ప్రారంభించి సంవత్సరం గడుస్తున్నా ఇంకా కూడా కేవలం మట్టి పోరిచి, కంకర పరిచి అసంపూర్ణంగా వదేలేసారు..

ఈ సంవత్సర కాలంలో చాలా ఆక్సిడెంట్స్ కూడా అయ్యాయి.. ఎంతో మంది గాయపడి ఇప్పటికి ఆస్పత్రులలో చికిత్స పొందుతున్నారు.అవసరానికి మించి రోడ్డు ఎత్తుని పెంచటం వలన ఇప్పటికే చాలా వాహనాలు రోడ్డు పైనుండి పక్కన ఉన్న పంటపోలలో పడిపోవడంతో అనేక మంది వాహన దారులు గాయలాపాలు అయ్యారు..ఈ రోడ్డు వేసే కాంట్రాక్టర్ తన స్వలాభం కోసం మట్టి ఎక్కువగా పోసి ప్రభుత్వం నుండి అధిక బిల్లు పొందేవిదంగా రోడ్డు ఎత్తుని పెంచాడని..శ్రీశైలం హైవే కూడా ఇంత ఎత్తు లేదు కానీ గ్రామానికి వెళ్లే రోడ్డు ఎత్తుని పెంచి ఒక చెరువు కట్టాలాగా చేసి ఈ రోడ్డు పైనుండి క్రిందపడి గాయాల పాలు అయ్యేలా చేస్తున్నారని గ్రామస్థులు వాపోయారు..ప్రభుత్వ అధికారులని, ప్రజాప్రతినిధులని ఎన్ని సార్లు ఈ రోడ్డు పరిస్థితి గురించి విన్నవించిన ఎలాంటి స్పందన లేదన్నారు..

ప్రభుత్వాలు మారుతున్న, అధికారులు మారుతున్న మా గ్రామానికి వెళ్లే రోడ్డు పరిస్థితిని పట్టించుకునే వాళ్ళు మాత్రం కరువయ్యారని తుమ్మలూరు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..ఇప్పటికి అధికారుల నుండి, రోడ్డు కాంట్రాక్టర్ నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో గ్రామ యువకులు, గ్రామ ప్రజలు అందరూ ముందుకు వచ్చి గ్రామ దేవతకి వినతి పత్రం ఇచ్చి, శ్రీశైలం హైవే మీద రోడ్డు దిగ్బదం చేసి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది..

## ఎల్ ఓ సి అందజేసిన కొమ్మూరి



ప్రజా గొంతుక/ నర్మెట మండలం

నర్మెట్ట మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన మాచర్ల రాజు ప్రమాదం జరిగి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా వైద్యం ఖర్చులు లక్షల్లో ఖర్చు అవుతుంది అని డాక్టర్ సూచించగా మాచర్ల రాజు కుటుంబ సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి దృష్టి కి తీసుకురాగా నే వెంటనే స్పందించి ముఖ్యమంత్రి గారి దృష్టి కి తీసుకెళ్లి ఎల్ ఓ సి ద్వారా 2,50,000/ అందించడం జరిగింది .ఈ సందర్భంగా అమ్మాపురం గ్రామస్తులు మండల నాయకుల సహకారాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి గారు మాజీ జెడ్పిటిసి గాదమోహన్ రెడ్డి గారు అమ్మాపురం మాజీ సర్పంచ్ కుంటి జగన్మోహన్,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు పర్శరా ములు, %జూఖఎం% డైరెక్టర్ కూకట్ల చంద్రమౌళి, పండ్ల బాలనర్సు, గంగం సుధాకర్ రెడ్డి, బాలకృష్ణ, రాజు, అశోక్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు

ప్రజా గొంతుక గద్వాల టౌన్..................



జిల్లాలో స్థానిక సంస్థల శాసన మండలి (ఎమ్మెల్సీ) ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోమవారం అనగా ఈనెల 11న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి అసౌకర్యానికి గురికాకుండా ప్రజావాణి కార్యక్రమానికి రావద్దని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## భక్తులతో కళకళలాడిన దేవాలయాలు



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

గద్వాల నియోజక వర్గ పరిధిలోనిదేవాలయాలు ఆదివారం అమావాస్య సందర్భంగా దర్శనాలకు వచ్చిన భక్తుల తో కళకళలాడాయి. గద్వాల పట్టణ సమీపంలోని నది అగ్రహారం రోడ్డులో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, సోమనాద్రి కోట సమీపంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ,పిల్లిగుండ్ల సమీపంలోని హనుమాన్ కాలనీలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం , పాగుంట శ్రీ వెంకటేశ్వర స్వామితదితర దేవాలయాలకు ఆయా స్వామి వార్లను దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆదివారం అమావాస్య కావడంతో ఆయా దేవాలయాల్లో అమావాస్య పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులతో ఆయా దేవాలయాలు ఆయా స్వామి వార్ల నామస్మరణలతో మారుమోగాయి.మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. పెద్ద చింతరేవుల దేవాలయం, మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాల ప్రాంగణాలలో భక్తుల కోసం కొందరు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

## ఆధార్ కేంద్రం అందుబాటులో లేక జిన్నారం మండలంలోని సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మార్చ్ 10



బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు చిట్కుల్ వెంకటేష్ కోరారు ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి ఆధార్ కేంద్రం అందుబాటులో లేక జిన్నారం మండలంలోని సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రతి ఒక్కదానికి ఆధారాలు బంధం ఉండడంతో కొంతమంది సామాన్య ప్రజలు ప్రభుత్వ పథకాలు అనర్హులుగా మిగిలిపోవాల్సి వస్తుందని మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్కుల్ వెంకటేష్ ఆదివారం అన్నారు. ఇది కేవలం అధికారుల నిర్లక్ష్యమేనని ఈ విషయంపై వెంటనే జిల్లా పాలనధికారి దృష్టిసాదించాలని అన్నారు.

## కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎదురుచూపులు

ప్రజా గొంతుక ప్రతినిధి,డిండి:

తెలంగాణ జిల్లాలలో వేల సంఖ్యలో ప్రజలు నూతన రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు ప్రభుత్వం అందించే పథకాలు పొందాలంటే రేషన్ కార్డు కంపల్సరీ ఉండాల్సిందే ఈ నేపథ్యంలో పథకాలకు అర్హులైన రేషన్ కార్డు లేకపోవడంతో అనర్హుల్గా మిగిలిపోతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు లేకపోవడం వల్ల చాలా పథకాలకు అనర్హులుగా మిగిలిపోయారు కావున ఈ ప్రభుత్వంలోనైనా కొత్త రేషన్ కార్డులు జారీ చేసినంగనే ప్రభుత్వ పథకాలు పెట్టాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత ప్రభుత్వం లాగా ఈ ప్రభుత్వం కూడా చేయకూడదని ప్రజలు వాపోతున్నారు పేద ప్రజలకు పథకాలు అందాలన్నా రేషన్ కార్డు అవసరం కాబట్టి ప్రభుత్వం రేషన్ కార్డు జారి చేసినాకనే పథకాలు ఇవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారు

## బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ లో విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ వేడుకలు

**ప్రధానోపాధ్యాయులు తిరుపతి**

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిది



. పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలో బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ ఫేర్వెల్ పార్టీ విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు చెబుతూ ఆటపాటలతో ఆనందంగా సంతోషంగా ఉత్సాహంగా గడిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తిరుపతి మాట్లాడుతూ రాబోయే కాలంలో ఉన్నతమైన స్థానంలో ఉండాలని నేటి బాలలే రేపటి పౌరులు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి





షాద్ నగర్ నియోజకవర్గ ప్రజల సహకారం కోరుతున్నా..

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అండదండలు పుష్కలంగా ఉన్నాయి

పార్టీలోని అన్ని విభాగాల శ్రేణులు సహకరించాలి..

వంశీచంద్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తదితరులు

**ప్రజా గొంతుక న్యూస్ :షాద్ నగర్**

పాలమూరు ప్రజల గొంతును పార్లమెంటులో వినిపిస్తానని, ప్రజలకు నిరంతరం అండగా ఉంటానని మహబూబ్ నగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, సిడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, పిసిసి సభ్యులు మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నేత మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు పి. రఘు, జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, పట్టణ నాయకులు చెంది తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వంశి చంద్ రెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండదండలతో ఆయన పూర్తి సహకారంతో పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేల ఆశీస్సులతో పార్లమెంటు అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా తన అభ్యర్థిత్వాన్ని ఎఐసిసి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, అధినేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నికల్లో కార్యకర్తల పూర్తి సహకారంతో విజయం సాధిస్తానని దీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను భారీ మెజార్టీతో కార్యకర్తలు వివిధ విభాగాల శ్రేణులు గత ఎన్నికల్లో సంపూర్ణ సహకారం ఎలా అందించారో తనకు కూడా అలాగే సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి సహకారం కోసం తను ఇక్కడికి వచ్చానని చెప్పారు. నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల సహకారం ఉంటే కాంగ్రెస్ గెలుపు తథ్యమని వంశీచంద్ రెడ్డి అన్నారు. పాలమూరు ప్రజా గొంతును పార్లమెంటులో వినిపిస్తానని పాలమూరు అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు. తన గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వంశీచంద్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, రఘునాయక్, బాబర్ ఖాన్, బాలరాజ్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, కొత్తూరు మండల అధ్యక్షుడు,హరినాథ్ రెడ్డి, ఫరూక్నగర్ మండల అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, కొందుర్గు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నందిగామ మండల అధ్యక్షుడు జంగ నరసింహ, చౌదరిగుడా మండల అధ్యక్షుడు రాజు, కేశంపేట్ మండల అధ్యక్షుడు వీరేశం, తిరుపతి రెడ్డి, బస్సులమప్ప, మరియు ఎంపీటీసీలు సర్పంచులు సింగిల్విండో డైరెక్టర్లు చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు. వంశీచంద్ రెడ్డిని ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు ఘనంగా సన్మానించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం







### గురువులే దైవంగా పోల్చిన పూర్వ విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

దోమ ఎఫ్ జి గార్డెన్లో జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2002 – 03 బ్యాచ్ లో పదో తరగతి పాసైన తర్వాత.. ఏదో ఒక సందర్భంలో కలిసిన వాళ్ళు కొంత మంది ఉంటే... మరి కొంతమంది విద్య, ఉపాధి, వివాహం మరియు ఇతర కారణాలతో ఎక్కడెక్కడికో వెళ్ళి స్థిర పడటం జరిగింది.. అయితే ఇన్నేళ్ళు అయినా.. 22 సంవత్సరాల క్రితం.. ఈ పాఠశాలలో గడిపిన ఆనందకరమైన క్షణాలు.. మిగిలిన మధురానుభూతులు.. ఆత్మీయ పలకరింపులు.. ఉపాధ్యాయుల వాత్సల్యం.. మరుపురానివి. అజరామరణమైనవి ఈ 22 . సంవత్సరాల జీవన పోరాటంలో.. విద్య, ఉద్యోగం.. పెళ్లి.. పిల్లలు.. బాధ్యతల్లో మునిగి తేలిన మనం.. మన ఉరుకుల పరుగుల జీవితాల్లో.. ఒకరోజుని మరలా మన మిత్రులతో, ఉపాధ్యాయులతో గడిపి.. పాత జ్ఞాపకాలను నెమరువేసుకునే అపూర్వ అవకాశం.. ఈ ఆత్మీయ కలయికకుటుంబాలతో సహా పాల్గొని.. ఈ రోజుని మన జీవితాలలో మరో మధుర జ్ఞాపకంగా గుర్తు చేసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆనాటి పూర్వ విద్యార్థులకు పాఠాలు బోధించిన గురువులు అతిథులుగా పాల్గొని. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు విజయవంతం చేశారు..

## రోటరీ క్లబ్ సైకిళ్ల బహూకరణ.....




రాజాపేట, మార్చి10 ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:

రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ఐకన్స్ వారి అధ్వర్యంలో ఎంపోరింగ్ గర్ల్ స్టూడెంట్స్ విత్ బైసైకిల్ లొ భాగంగా ఆదివారం రాజాపేట మండలం పాముకుంట గ్రామం లో పేద విద్యార్థినులకు సైకిల్ బహూకరించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు సమ్యూల్ మాట్లాడుతూ మా క్లబ్ తరుపున ప్రతి సంవత్సరం వివిధ గ్రామాలలో నిరుపేద విద్యార్థినులకు సైకిల్స్, బుక్స్ తదితర వస్తువులు అందించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం పాముకుంట గ్రామం లో అందించడం చాల సంతోషం గా ఉందని , ఈవే కాకుండా క్లబ్ అధ్వర్యంలో కెరియర్ కౌన్సిలింగ్, మరియు హెల్త్ అవేర్నెస్, సెల్ఫ్ డిఫెన్స్ లొ కూడ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో క్లబ్ సభ్యులు అలెక్స్ గంట, పర్ల్ గంట, అనిల్ కనపర్తి, రత్న సమ్యూల్, పాస్టర్ విన్సెంట్, మరియు గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లదండ్రులు పాల్గోన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలు కొనసాగిద్దాం




### –ఏ ఐ ఎస్ ఎఫ్, ఏ ఐ వైఎఫ్ ల పిలుపు

ప్రజా గొంతుక గద్వాల టౌన్..................

సమాజంలోమార్పుకై,మహిళల అభ్యున్నతికై విశేష కృషి చేసిన మహిళ సావిత్రి బాయ్ పూలె అని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పేరు కృష్ణలు పేర్కొన్నారు. సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో గద్వాల సిపిఐ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు జరుగుతున్న దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా, అందరూ చదువుకొని విజ్ఞానవంతులు కావాలని, విద్య మనిషి ఎదుగుదలకు ముఖ్య భూమిక పోషిస్తున్నది అని భావించి పంతులమ్మగా సావిత్రిబాయి పూలే విద్యను పేదవారికి ప్రసాదించిందని వారు అన్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఏఐవైఎఫ్ డివిజన్ అధ్యక్షులు సుంకులమ్మ మెట్టు మహేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అంజి, ప్రకాష్, నరేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడికి గ్రామాల అధ్యక్షుల ధన్యవాదాలు

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం









జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గా కొన్నే గ్రామ శాఖ అధ్యక్షునిగా గుత్తి సిద్ధి రాములు, చిన్న రాంచర్ల గ్రామ శాఖ అధ్యక్షునిగా నిమ్మ కరుణాకర్ రెడ్డి, గంగాపూర్ గ్రామ శాఖ అధ్యక్షునిగా పిట్టల నరసింహులు, కట్కూరు గ్రామ శాఖ అధ్యక్షుడిగా పుట్ట నరసింహులు, ఆలింపుర్ పాకాల కర్ణాకర్, గ్రామ శాఖ అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని మాకు కల్పించిన జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో అందించేందుకు మా వంతు కృషి చేస్తామని రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ తీసుకొచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు

## కరాటే లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు మెమోరాండం అందజేసిన రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్





ప్రజా గొంతుక న్యూస్

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో ఆదివారం కరాటే మాస్టర్ జూల శ్రీనివాస్ ఆహ్వానం మేరకు పట్టణ ఎస్సై రాజశేఖర్ తవక్కల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్.విద్యార్థులు శిక్షణ తీసుకుంటున్న కరాటే పోటీలను పరిశీలించి అభినందించినారు వారికి గుర్తుగా మెమోరాంధాలు అందజేసింది అనంతరం ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం అని పిల్లలు చిన్నతనం నుండి ఇలాంటి శిక్షణలు ఆరోగ్యానికి ఎంతో అవసరం అని.ఈ సందర్భంగా పేర్కొన్నారు తవక్కల్ విద్య సంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ కరాటే మాస్టర్ శ్రీనివాసుని అభినందిస్తూ పిల్లలకు ఇలాంటి శిక్షణలకు మేము ఎప్పుడూ ముందుండి ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు సత్యపాల్.పాల్గొన్నారు

# ఏ పార్టీ వారి కైనా కాంగ్రెస్ పథకాలు అమలు..!

### బిఆర్ఎస్ నాయకుడికి జీరో కరెంట్ బిల్లు అందజేసిన కాంగ్రెస్ నాయకులు పథకాలు అమలులో ఏ పార్టీ అని చూడని ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ



ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

ఏ పార్టీకి చెందినవారు అని చూడకుండా ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అని కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల నాగుల శ్వేత వెంకట చారి అన్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కట్కూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుని ఇంటి వద్దకు వెళ్లి జీరో కరెంట్ బిల్లును కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం లో ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో ఉండే నాయకుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు .కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా 6 గ్యారంటీ పథకాలు చెప్పిన విధంగానే మూడు నెలల లోపు నాలుగు పథకాలు అమలు చేసి మరో పథకం సీఎం ప్రారంభించబోతున్నారని తెలియజేశారు. ప్రపంచంలోనే ఎక్కడ లేని పథకాలు తెలంగాణలో ప్రజల కోసం అమలుచేసి కాంగ్రెస్ పార్టీ చరిత్రను నిలుస్తుంది అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షలు 500 రూపాయలకు గ్యాసు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందించి, ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుడుతున్నారని తెలియజేశారు.

ఈ సందర్భంగా చింతల బాలయ్య, సురేందర్ రెడ్డి, పిట్టల శ్రీనివాస్, కమలాకర్, గ్రామ మహిళా అధ్యక్షురాలు మాధవి, పర్శయ్య, బొమ్మ యాదయ్య, చంద్రం, చిన్న నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## టాస్ వేశామో..గెలుపు మనదే..



క్రీడాకారులతో సరదాగా ఆడిన జెడ్పీటిసి సభ్యురాలు.!

వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన జడ్పీటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి.

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

కేశంపేట:మహాలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని మండలంలోని కాకునూరు గ్రామంలో యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంటును కేశంపేట మండల జెడ్పీటిసి సభ్యురాలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు.ఇందులో భాగంగా క్రీడాకాలతో కలిసి టాస్ వేసి, సర్వీస్ బంతిని విసిరి ప్రారంభించి,ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూడా వీరేష్ కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ, కాంగ్రెస్ నాయకులు కోడూరు రాములు, కరుణాకర్ రెడ్డి,భాస్కర్ గౌడ్,రమేష్, లు రవీందర్ గౌడ్, రాజేందర్రెడ్డి,ప్రకాష్ గౌడ్,శ్రీధర్,నరేందర్ రెడ్డి,సమీర్,వెంకటేష్, క్రీడాకారులు యువజన సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

## రెండు లక్షల యాభై వేయిల ఎల్.ఓ.సి అందించిన కొమ్మూరి



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ/నర్మెట్ట:

నర్మెట్ట మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన మాచర్ల రాజు ప్రమాదం జరిగి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా వైద్యం ఖర్చు లక్షల్లో అవుతుంది అని డాక్టర్ సూచించగా మాచర్ల రాజు కుటుంబ సభ్యులు డీసిసి అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి దృష్టి కి తీసుకురాగా నే వెంటనే కొమ్మూరి స్పందించి ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకెళ్లి ఎల్వోసి ద్వారా 2 లక్షల యాభై వేయిల రూపాయలు అందించడం జరిగింది.ఈ సందర్భంగా అమ్మాపురం గ్రామస్తులు మండల నాయకుల సహకారాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి,మాజీ జెడ్పీటిసి గాదమోహన్ రెడ్డి,అమ్మాపురం మాజీ సర్పంచ్ కుంటి జగన్మోహన్,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు పర్శరాములు,పాక్స్ డైరెక్టర్ కూకట్ల చంద్రమౌళి,పండ్ల బాలనర్సు,గంగం సుధాకర్ రెడ్డి,బాలకృష్ణ,రాజు, అశోక్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జనగామ మండల ఇంచార్జిగా లింగాల నర్సిరెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జనగాం మండల అధ్యక్షులుగా లింగాల నర్సిరెడ్డి నియమించడం జరిగింది. మరియు జనగామ మండలంలోని అన్ని గ్రామాలకు గ్రామశాఖ అధ్యక్షులను ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు దక్కుతుంది అని భరోసా ఇచ్చి ఏ ఆపదలో నైన ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి



ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి

తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే కు ఘనంగా నివాళులర్పించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం ఆవరణలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి ఆదివారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారని, మహిళలు విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని భావించి పూణేలో మొదటి బాలికల పాఠశాలను ఏర్పాటుచేసి విద్యను అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ ఎదులాపురం తిరుపతి,అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్, కో కన్వీనర్ కొమ్ముల రవీందర్, వైస్ ఎంపీపీ మాడుగుల ఎజ్రా, అప్పని బిక్షపతి, మాడుగుల బాబు తదితరులు పాల్గొన్నారు.

# మత విశ్వాసాలను విడనాడాలి

హేతువాద మహా సభలు విజయవంతం

ప్రజా గొంతుక మార్చి 10 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గద్దం వెంకటేష్

ములకలపల్లి మండలం సుబ్బనపల్లి గ్రామంలో మూడు జిల్లాల హేతువాద మహాసభలు నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలలో మనుషులు మత విశ్వాసాలను విడనాడి మానవతా వాదాన్ని అలవర్చుకోవాలని భారత హేతువాద సంఘ ప్రధాన కార్యదర్శి మేదూరి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు జరిగిన భద్రాద్రి కొత్తగూడెం,ఖమ్మం,మహబూబాబాద్ జిల్లాల ప్రాంతీయ హేతువాద మహాసభలలో ఆయన ముఖ్యతిదిగా పాల్గొని మాట్లాడారు.ప్రజలు మూఢ నమ్మకాలను వదలాలన్నారు.ఆధునిక విజ్ఞాన తత్వాన్ని అవగాహన చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా జరిగిన హేతువాద మానవవాద అధ్యయన తరగతులు,గ్రంథావిష్కరణల్లో పలువురు ఉద్యమప్రముఖులు పాల్గొన్నారు.హేతువాద మానవవాద సాహిత్య ప్రదర్శన జరిగింది.ఈ సంద్భంగా మానవ విజయం గ్రంథాన్ని రాడికల్ హ్యూమనిస్ట్ సరంటర్,ఇంకొల్లు ట్రెజరర్ నల్లమోతు రాధాకృష్ణ ఆవిష్కరించి సమీక్ష చేశారు.హేతువాద సంఘం మహాసభ అనంతరం మూడు జిల్లాల నూతన కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది.భద్రాద్రి కొత్తగూడెం,ఖమ్మం,మహబూబాబాద్ జిల్లాల ప్రాంతీయ హేతువాద సంఘ నూతన అధ్యక్షులుగా షేక్ నబి సాహెబ్,ప్రధాన కార్యదర్శిగా పి.క్రాంతి ఎన్నికయ్యారు.షేక్ నబి సాహెబ్ వందన సమర్పణ చేశారు.మూడు జిల్లాల్లో అధ్యయన తరగతులను నిర్వహించాలని నూతన కార్యవర్గం తీర్మానించింది.కార్యక్రమం లో



భారత హేతువాద సంఘ ట్రెజరర్ షేక్ బాబు,ఎస్ కే నబీ సాహెబ్,పి.క్రాంతి,మల్లెల రామనాథం,డాక్టర్ బానుప్రసాద్,రామ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కడారి పర్వతాలు కు, విప్లవ జోహార్లు

## -కడసారి వీడ్కోలు...

రాజాపేట,మార్చి 10 ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:

హమాలీ కార్మికుడు పర్వతాలుకు ఆదివారం కడసారి వీడ్కోలు నిర్వహించారు.

రాజాపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన కడారి పర్వతాలు, గత పది సంవత్సరాలుగా రాజపేట మండల కేంద్రంలో హమాలీ వృత్తిని కొనసాగిస్తున్నాడు.

మార్చ్ 9 న, ప్రమాదవ శాత్తు చెట్టుపై పడి మృతి చెందగా

కామ్రేడ్ పర్వతాలు ఐ ఎఫ్ టి యు కు అనుబంధంగా ఉన్న హమాలీ యూనియన్ లో క్రియాశీలక పాత్ర ను పోషించాడని

ఐ ఎఫ్ టి యు, హమాలీ యూనియన్ ఇచ్చిన ప్రతి కార్యక్రమాలలో ఎంతో చురుకుగా పాల్గొన్నారు.

హమాలీ వృత్తిని ఎంతో బాధ్యతగా బావించి, పట్టుదలతో స్వీకరించే వాడని, అందరితో కలుపుగోలుగా ఉంటూ అందరి మన్ననలను పొందాడని గుర్తు చేసుకున్నారు. మార్చి 10 న, పారుపల్లి లో అంత్యక్రియలు జరిగగా

ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్,శక్తి హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి రేగు శ్రీశైలం, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, పీ వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, బీ సీ సంఘం రాష్ట్ర నాయకులు జూకంటి ప్రవీణ్, శక్తి హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు బుగ్గ నర్సింహులు, ఎమ్మ బాలరాజు, బండి సిద్దులు, కొజిగ వీరయ్య,ఎర్రగోకుల రంజిత్,బుగ్గ కొమురయ్య, మాజీ సర్పంచ్ గౌర బక్కయ్య, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర బోయిన రాజయ్య, ఉపాధ్యక్షులు బర్మ బాబు, తమ్మడి అంజయ్య,పాకాల నరేష్,



చిర బోయిన కొమురయ్య, కొలిపాక బాలయ్య,బోళ్ళ శ్రీశైలం,రంగ కనకయ్య, గజం కిష్టయ్య, ఓరుగంటి మైసయ్య,మేక ఉపేందర్, దోమల అంజి, దొంతి సురేష్ తదితరులు కామ్రేడ్ కడారి పర్వతాలు మృత దేహం పై ఎర్ర వస్త్రం పరిచి, పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు.

# గృహజ్యోతి పథకం - పేదలకు వరం

కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో ఆదివారం రోజున గృహ జ్యోతి పథకం విద్యుత్తు అధికారులతో కలిసి కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భం గా కోరుట్ల నియోజక యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా ఇవ్వడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా పాటిస్తుందని, బడుగు బలహీన వర్గాలకు అండగా వుండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.6 గ్యారంటిలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంచింది, ఇక తాజాగా ఫిబ్రవరి 27న రూ. 500 కే గ్యాస్ సిలిండర్, పేద మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమల్లోకి తీసుకొవచ్చింది, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ఆరు గ్యారంటీలను నమ్మి ప్రజలు తమకు ఓటు వేశారని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఎంపీ ఎలక్షన్ అధిక మెజారిటీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బిట్కు సహదేవ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తేలు రాజ్ కుమార్, హరీష్ , ముత్యపు రాజశేఖర్, గంగాధర్,బోయిని రమేష్, ఇంద్రాల అశోక్, తేలు రాజుకుమార్, తేలు శ్రీను , విద్యుత్



సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## బూత్ స్థాయి అత్యవసర సమావేశం ఏర్పాటు.




షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

(నందిగామ)ఆదివారం మండల కేంద్రంలో మండల బూత్ స్థాయి ఏజెంట్ల సమావేశం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశములో బూత్ స్థాయిలో ప్రతీ ఏజెంటు అనుసరించాల్సిన విధానాన్ని మండల అధ్యక్షుడు జంగ నర్సింహా వివరించారు.పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా ఏ విధముగా ఓటర్లకు గవర్నమెంట్ పథకాలు వివరించాలో చల్లా వంశిచంద్ రెడ్డికి టీమ్ సభ్యులు వివరించారని మీడియాకు తెలిపారు.ఈ సమావేశంలో మండల బూత్ స్థాయి ఏజెంట్ల కో.ఆర్డినేటర్ మంకాల శ్రీశైలం,మండలంలోని అన్ని బూత్.ల ఏజెంట్లు పాల్గొన్నారు.

## నమ్మితే మనల్ని వెన్నంటే ఉంటాడు కల్పవృక్ష నారసింహుడు

## డా. కృష్ణ చైతన్య స్వామి.

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం :



గో గోవింద కల్పవృక్ష నారసింహుని దివ్య సన్నిధి ప్రతి నిత్యం భక్తుల రాకతో రద్దిగా మారుతున్నది.మాఘ బహుళ అమావాస్యను పురస్కరించుకొని ఈరోజు అత్యంత భక్తి శ్రద్దలతో సాలగ్రామ మూర్తి కి విశేష అభిషేకం తధనంతరం మహాలక్ష్మీ హోమాన్ని ఆశ్రమ నిర్వాహకులు డా.కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇక్కడ కొలువై ఉన్న స్వామి సాక్షాత్తు లక్ష్మీనారసింహుడు ప్రసాధించిన సాలగ్రామ మూర్తి కావడం అలానే ఇక్కడ ముడుపులు కడితే కోరిన కోర్కెలు నెరవేరడంతో వివిధ ప్రాంతాలనుండి ప్రతి నిత్యం వందల సంఖ్యలో భక్తులు రావడం ముడుపులు కట్టి పూజలు చేస్తున్నారు. అలానే భద్రాచలం పట్టణానికి చెందిన తనూజా బేగం గతం లో ఉద్యోగం నోటిఫికేషన్ వచ్చినప్పుడు సాలగ్రామమూర్తి కి ముడుపులు కడితే కోరిన కోర్కెలు తీరతాయని ఆనోటా ఈనోటా విని తమ కుటుంబం తో వచ్చి ముడుపులు కట్టి పూజలు చేశారు. ఈమధ్య వచ్చిన రిజల్ట్స్ లో ఒకేసారి నాలుగు ఉద్యోగాలలో ఉత్తీర్ణత సాధించడం తో పాటు లెక్చరర్ గా జాయిన్ అవ్వడం జరిగినది కల్పవృక్ష నారసింహ స్వామి మహిమ వల్లనే మాబిడ్డ ఒకేసారి నాలుగు ఉద్యోగాలలో ఉత్తీర్ణత సాధించిందని కుటుంబ సభ్యులు ఆనందం తో మళ్ళీ దర్శనం కొరకు రావడం జరిగినది.అలానే ఇక్కడ ధర్మబద్ద మైన కోరికలు తప్పనిసరిగా నెరవేరుతుండడంతో ప్రతి రోజు వందల సంఖ్యలో ముడుపులు కడుతుంటారని ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి అన్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు రామదర్శనం తో పాటు కల్పవృక్ష నరసింహ స్వామిని దర్శించి తరిస్తున్నారు.

# బహుమతులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

## -పోటీల్లో గెలుపు ఓటములు సహజం-మెచ్చా

ప్రజా గొంతుక మార్చి 10 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి గడ్డం వెంకటేష్

ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామంలో మాహా శివరాత్రి సందర్భంగా కొమరం భీమ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీల్లో మరియు ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు మరియు నగదు అందజేసిన అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు.వాలీబాల్ టోర్నమెంట్ లో మొదటి బహుమతి మరియు ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సహకరించడం జరిగింది.క్రీడాకారులను పరిచయం చేసుకొని అనంతరం క్రీడాకారులను అభినందించారు.పి ఈ టి లను శాలువాతో సత్కరించారు.మరియు ఉకె రవి ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ.పోటీల్లో గెలుపు ఓటములు సహజమని,గెలిచిన వారికంటే ఓడిన వారు మరింత కష్టపడి,గెలిచి చూపించాలనీ,ఆ గెలుపు చరిత్ర సృష్టించే విధంగా ఉండాలి,విద్యతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలని,దానికి పూర్తి సహకారం నా నుంచి ఉంటుందని,ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు,మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మోరంపుడి అప్పారావు,పామార్తి



వెంకటేశ్వరరావు,ములకపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పి క్రాంతి,బాబు రావు,తమ్మిసెట్టి వెంకటేశ్వర్లు,యేసు పాక వెంకటేశ్వర్లు,డానియల్,చల్ల వెంకటేశ్వరరావు,గుడిపాటి సురేష్,మండల యూత్ అధ్యక్షులు తాటి ప్రవీణ్,మెచ్చా నాగేశ్వరరావు,కీసరి వెంకటేశ్వర్లు,మొట్ట రవి,వెంకటేశ్వర్లు,కృష్ణ,సోహెల్,యాకూబ్,తదితరులు ఉన్నారు.

## శ్రీ మహాలింగేశ్వర స్వామి దేవస్థానంలో పార్వతీ, పరమేశ్వర కళ్యాణోత్సవ వేడుకలు

హాజరైన కేశంపేట జడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

కేశంపేట్ మండలం కాకునూర్ గ్రామంలోని శ్రీ మహాలింగేశ్వర స్వామి వారి గుడి సన్నిధిలో జరిగిన శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా ఈ సందర్భంగా కేశంపేట జడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పాల్గొన్నీ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా వేద పండితులు కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా చేశారు.ఈ సందర్భంగా దేవాలయ సిబ్బంది భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వరప్ప, కేశంపేట్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గిరి యాదవ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ, కరుణాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ భాస్కర్ గౌడ్, పోమాలపల్లి మాజీ డిప్యూటీ సర్పంచ్ రమేష్, పర్వతాలు, రాములు, నర్సింలు, రాజేందర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, శ్రీధర్, నరేందర్ రెడ్డి, సమీర్, వెంకటేష్, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల కష్టాన్ని, శ్రమను దోచింది బారాస

## -మాజీ ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

గడచిన పది సంవత్సరాలుగా ఆర్టీసీ ఉద్యోగులకు పిఆర్సి ఇస్తామని చెప్పి టీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల కష్టాన్ని దోచిన వారి శ్రమను దోచిందని డీసీసీ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు.తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర అత్యంత కీలకమైందని వారి శ్రమను వారి ఉద్యమ స్ఫూర్తిని దోచుకుని ప్రత్యేక రాష్ట్ర సాధనలో వారి భాగస్వామ్యాన్ని అత్యంత కీలకంగా వాడుకొని 20 శాతం పిఆర్సి ఇస్తానని 47 శాతం ఫిట్మెంట్ ఇస్తానని అబద్ధాల మాటలు చెప్పి అనేకసార్లు క్షీరాభిషేకం చేయించుకొని అబద్ధాల మాటలతో పది సంవత్సరాలు గడిపిన బారాస ఇకనైనా సిగ్గు తెచ్చుకోవాలని అన్నారు.గతంలో 2012 సంవత్సరం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి 2012లో కార్మికులకు పిఆర్సి ఇవ్వడం జరిగిందని,తర్వాత పది సంవత్సరాలకు మల్లి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కార్మికుల ఇళ్లలో,కళ్ళలో వాళ్ళ కుటుంబాల్లో ఆనందం వెలుగు వచ్చే ఒక అద్భుతమైనటువంటి 21% పిఆర్సి ని ప్రకటించి,మాట తప్పకుండా మడిమ తిప్పకుండా అనునిత్యం ప్రజల కోసం ప్రతిక్షణం కార్మికుల శ్రేయస్సుకోసం ఆలోచించే ప్రజా బంధువు రేవంత్ రెడ్డి అని వారికి సందర్భంగా కార్మికుల కోసం ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కి జనగామ ప్రజల పక్షాన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి వారి యొక్క కృతజ్ఞతలు చాటారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మెంబర్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి,కొమరవెల్లి దేవస్థానం కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి,మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా,వంగాల మల్లారెడ్డి,డీసీసీ కార్యదర్శి గంగం నరసింహ రెడ్డి,మహిళా కాంగ్రెస్ జనగామ పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనక శివరాజ్ యాదవ్,మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్,జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి,బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి,తరిగొప్పుల మండల అధ్యక్షుడు వగలబోయిన



యాదగిరి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్వల నర్సింగ్ రావు,

ఆలేటి సిద్ధిరాములు,దూడల సిద్దయ్య గౌడ్,మైనార్టీ నాయకులు జాఫర్ షరీఫ్,పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మున్ని బేగం,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్,గొలుసుల దుర్గాచలం, మచ్చ ప్రవీణ్,కడారు ప్రవీణ్ ,విజయ్ కుమార్,

జనార్ధన్,యుగేందర్ వెంకటేష్, స్టాలిన్ గాదపాక ప్రసాద్ ,మంతపురి ప్రకాష్ సంజీవరెడ్డి,బొరిల్లి సిద్దులు చింతకింది నరేష్ మల్లారెడ్డి తిరుమలగిరి,అండాలు,కూకట్ల సుజాత,తోట లావణ్య వంగపల్లి శ్యామ్ గంధ మల్ల కమలాకర్,తిప్పారపు అనిల్

,సోషల్ మీడియా ఇంచార్జ్ నాగిళ్ళ శ్రీధర్,చింతల సాయి తదితరులు పాల్గొన్నారు.పట్టణ నాయకులు పట్టణంలోని వివిధ వార్డు అధ్యక్ష కార్యదర్శులు జనగామ మున్సిపల్ కౌన్సిలర్లు మహిళా కాంగ్రెస్ నాయకురాలు విద్యార్థి నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమం నిర్వహించినారు అనంతరం ఆర్టీసీ కార్మికుల దగ్గరికి వెళ్లి మిఠాయిలు పంచి వారి యొక్క అభిమానాన్ని చాటారు.

## వాసవి వనిత క్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో



### - ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం స్థానిక బాణపురం ఆంజనేయ స్వామి దేవస్థానంలో వాసవి వనిత క్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో గ్రూపులోని సభ్యులందరూ ఉత్సాహంగా పలు రకాల కార్యక్రమాలు రూపొందించి ఆటపాటల ద్వారా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు ఉత్సాహంగా గడిపారు.ఈ సందర్భంగా వాసవి వనితా క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఆడజన్మ విశిష్టతను వివరిస్తూ ప్రతి మహిళా కూడా వారి జన్మ సార్ధకం అయ్యే విధంగా ప్రవర్తించాలని మహిళ లేనిదే ఏ వ్యక్తి అయినా విజయం సాధించలేదని ఎన్నో సంఘటన రుజువు చేశాయని వివరించారు.వాసవి వనితా క్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో ప్రతి పండుగలను విశిష్ట దినాలను దృష్టిలో ఉంచుకొని కార్యక్రమాల రూపొందించామని ఇకముందు కూడా ఎన్నో కార్యక్రమాలు రూపొందించి సమాజ సేవలో ముందుంటామని వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ మాధ%శీ%శెట్టి వరూధిని,కార్యదర్శి గంగిశెట్టి అనూజ,కోశాధికారి పులిగిల్ల నాగమణి,ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్,జోన్ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు,పడకంటి రవీందర్,కోతకోండ సంతోష్,కపర్ధి శ్రీనివాస్,ములుగు నాగరాజు, క్లబ్బు సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి



ప్రజా గొంతుక// ప్రతినిధి// మహేశ్వరం// మార్చ్ 10

మహేశ్వరం నియోజకవర్గం లోని జలపల్లి మున్సిపాలిటీ కాలనీ లో షైన్ మోడల్ స్కూల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల కనబరిచిన ప్రతిభను చిన్నారులని అభినందించిన మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రా రెడ్డి .

ఈ కార్యక్రమంలో జలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మరియు షైన్ మోడల్ స్కూల్ చైర్మన్ వైస్ చైర్మన్ మరియు ఉపాధ్యాయులు మరియు కౌన్సిలర్లు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్ధి గెలుపె లక్ష్యంగా నాయకులు పనిచేయాలి



షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. రేపు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో గెలుపు లక్ష్యం కోసం నాయకులు , కార్యకర్తలు ఏ విధంగా ముందు అడుగు వేయాలి అనే దానిపై చర్చలు జరిపారు. ఎంపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పార్టీ గెలుపుకి పాటుపడాలని వారితో సూచించారు. పార్టీ ప్రకటించిన పథకాల అమలు గురించి గ్రామాలలో వివరించాలని అన్నారు. న్యాయబద్ధంగా ప్రతి ఒక్క హామీలు కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలవుతున్నాయని తెలిపారు. కావున పార్టీ గెలుపుకి ప్రతి ఒక్కరు విషయాలని వారితో వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకాళ్ళ చెన్నయ్య , బాబర్ ఖాన్ , తిరుపతి రెడ్డి , రాయికల్ ఎంపీటీసీ అరుణ వెంకట్ రెడ్డి , బస్వం అప్ప , రఘు , అందే మోహన్ , రాజేష్ గౌడ్ , షాద్ నగర్ పట్టణంలోని వివిధ వార్డులకు సంబంధించిన ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తో అభివృద్ధి కాదు



రాష్ట్ర బి జే పీ నాయకురాలు కారణం ప్రణీత

పాపన్నపేట ప్రజా గొంతుక

భారతదేశంలో కాంగ్రెస్ పార్టీతో అభివృద్ధి జరగదని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కరణం పరిణితి విమర్శించారు,తెలంగాణలో భారాస పార్టీ ఖాళీ అవుతుందని,రాష్ట్రంలో ఇక కాంగ్రెస్,భాజపా మాత్రమే ఉంటాయని ఆమె అన్నారు.సోమవారం పాపన్నపేటలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు.మోడీ నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్నాడని ఆమె అన్నారు.ఇందులో భాగంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ,మండల అధ్యక్షుడు బీకొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మోర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్రను అభినందించిన రాష్ట్ర అధ్యక్షురాలు

రాజాపేట మార్చి 10 ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:



నారీశక్తి వందన్ యాత్ర మరియు రన్ ఫర్ నేషన్ రన్ ఫర్ మోడీ.. ఈ రెండు కార్యక్రమాలను ఈనెల 4 మరియు 5వ తేదీన రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి సూచనల మేరకు కార్యక్రమాన్ని తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించగా రాష్ట్ర పార్టీ ఇచ్చిన ఈ రెండు కార్యక్రమాలను విజయవంతంగా పూర్తిచేసిన జిల్లాలో యాదాద్రి జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి మాధురి చంద్రను అభినందించారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా మోర్చాను అభినందించడం నూతన ఉత్తేజాన్ని కల్పించిందని, ఈ రెండు కార్యక్రమాలకు సహకరించిన మహిళా మోర్చా నాయకులకు , పట్టణ, జిల్లా,రాష్ట్ర నాయకులకు యువతులకు పేరు పేరున అందరికీ మాధురి చంద్ర ధన్యవాదాలు తెలియజేశారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్



-గత ప్రభుత్వహయాంలో గ్రామాలు అభివృద్ధి కి నోచుకోలేదు

-మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్

పెద్దవంగర మార్చ్ 10(ప్రజా గొంతుక )

పెద్దవంగర మండలం బొమ్మకల్ గ్రామంలో నూతన సీసీ రోడ్డు పనులుకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్.ఈ సందర్భంగా ముద్దసాని సురేష్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి కి నోచుకోలేదని, నీర్లక్షపు పాలన చేసి ప్రజలను మోసం చేసారని ఆరోపించారు, మండలం లో అన్ని గ్రామాలను ఆదార్శ గ్రామలుగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు,ఎవరెన్ని చెప్పిన ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలుచేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సైదులు గౌడ్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీసు హరికృష్ణ గౌడ్,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు మోతిరామ్, మాజీ వార్డ్ మెంబర్ బద్రు నాయక్,వెంకటయ్య,డీలర్ రమేష్,బుద్ధా వెంకన్న , తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి ఆర్థిక సహాయం చేసిన బండి సంజయ్



ప్రజాగొంతుక న్యూస్ //భీమదేవరపల్లి

హుస్నాబాద్ నియోజకవర్గం లోని భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని లంక దాసరి శృతి తల్లి భాగ్యలక్ష్మి తండ్రి ఆదరణ కరువైన కూలి పని చేసుకుంటూ తన కూతురిని డిగ్రీ వరకు చదివించి%శీ%ది అమ్మాయి పై చదువులు చదువుకోవాలని ఉన్న కారణంగా తల్లి భాగ్యలక్ష్మి కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ ని ఆశ్రయించి తన అమ్మాయిని పై చదువుల కోసం ఆదుకోవాలని కోరనైనది అట్టి విషయానికి స్పందించిన బండి సంజయ్ తన కూతురు విషయం విని చలించి తక్షణమే 50 వేలు రూపాయలు విద్యార్థిని అకౌంటుకు ట్రాన్స్ఫర్ చేశాడు అంతేకాకుండా ఆ అమ్మాయి ఉద్యోగం వచ్చేవరకు తన చదువు నిమిత్తం అయినా ప్రతి విషయంలో ఆర్థిక సహాయం చేస్తా అని మాట ఇవ్వనైనది ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అందరూ బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హౌస్ఫెడ్ చైర్మన్ శ్రీ బొమ్మ శ్రీ రామ్ చక్రవర్తి బిజెపి భీమదేవరపల్లి మండల సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, నోముల బిక్షపతి,బొల్లంపల్లి శ్యామ్,అంబిర్ కవిత,లంక దాసరి శృతి,తదితరులు పాల్గొనినారు.

## మతం హబీబీ మంది సెంటర్ ను ప్రారంభించిన సబిత ఇంద్రారెడ్డి



ప్రజా గొంతుక // ప్రతినిధి// మహేశ్వరం// మార్చ్ 10

రంజాన్ విచ్చేస్తున్న సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ మహేశ్వరం నియోజకవర్గం లోని జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రకుంటాలో సోదర సోదరీమ ణులు అందరూ ఎక్కువగా అభిమానించే మాత మంది సెంటర్ ను మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జల్పల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ,మరియు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు మరియు నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు పలువురు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ్య సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం




ప్రజా గొంతుక ప్రతినిధి,డిండి:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామ్య సంస్థ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గం లో ఆరు మండలాల నుండి సుమారుగా 200 మంది మహిళలు కిశోర బాలికలు హాజరు కావడం జరిగిందని గ్రామ్య సంస్థ వ్యవస్థాపకులు రుక్మిణి తెలిపారు.వన్ బిలియన్ రీసింగ్ నినాదంతో కార్యక్రమాన్ని జరుపుకున్నారు.అనంతరం మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆడపిల్లలు ఉన్నత స్థాయిలో ఉండాలంటే ఉన్నత చదువులు చదివించాలని మహిళలు ఆడపిల్లలు సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు.సంస్థ నిర్వాహకులు డాక్టర్ రుక్మిణి మాట్లాడుతూ.మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని తమ హక్కులను వినియోగించుకోవాలని అన్నారు.వివిధ గ్రామాల నుండి వచ్చిన మహిళలకు తమ వంతుగా కృషి చేస్తున్నానని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా 20 మంది మహిళలకు సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ్య సంస్థ డైరెక్టర్ రుక్మిణి, సుమలత,ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక,సఖీ సిబ్బంది,హెచ్ఆర్డి ఇంచార్జ్ అంజుమ్,ఐసిడిఎస్ టీచర్స్, గ్రామ్య సంస్థ స్టాఫ్ ఆరు మండలాల నుండి వచ్చిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి

రాజపేట మార్చి 10 ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:



కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్టానికి ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ విద్య సంస్థ ( ఐఐటిహెచ్ )ను మంజూరు చేయగా అట్టి ఇన్స్టిట్యూట్ ని ఆలేరు నియోజకవర్గంలో నిర్మించినట్లైతే చేనేత రంగం అభివృద్ధి జరగడం తో పాటు మెరుగైన టెక్నాలజీ, అందుబాటులో రాగలదని,చేనేత వృత్తి మీద ఉపాధి పొందుతున్న పద్మశాలియులు ఎంతో అభివృద్ధి చెందుతారని ఆలేరు నియోజకవర్గంలో ఉండే పద్మశాలి యువతకు అందుబాటులో ఉండాలనే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివారం ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ని కలిసి రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో బుడిగె బుడిగె పెంటయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బొద్దుల నాగేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్,చిన్న పోశయ్య, బల్ల మహేష్,బల్ల హరీష్,గోలి కిరణ్,బొమ్మ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

**-గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్**

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)



వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలోని సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది, ఈ సందర్భంగా మహిళలు ముందుకు సాగాలని. సావిత్రిబాయి పూలే గారి ఆశయ సాధన కోసం ముందుకు నడవాలని మహిళలు ఇంటిపనికే పరిమితం కాదు అధికారానికి కూడా సాధిస్తారని ముందుకు సాగాలని. ఈ సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించిన లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ,ఉపాధ్యాయులు మంచన్పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే గారిని ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి అని భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పేరుగాంచిన వీర వనిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే గారిని అందరూ ఆదర్శంగా తీసుకొని మహిళలు ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ,ఎల్ హెచ్ పి ఎస్ కార్యదర్శి శంకర్ నాయక్, జీవీఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్ సింగ్ నాయక్, రాకేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం..

రాజాపేట, మార్చి 10 ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:



రాజాపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద అదివారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకోసం ప్రత్యేకమైన టెంట్లను ఏర్పాటు చేశారు. 400 మందికి పైగా అన్నదానంలో పాల్గొని అభినందించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చెలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రతిష్ట మూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి సత్యనారాయణ, నంగునూరి రాజా, ఇమ్మడి శ్రీనివాసులు, పారుపల్లి సత్యనారాయణ, బెజుగం శ్రీనివాసులు, యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుమార్, బెజుగం సత్యనారాయణ, మార్త జగదీష్, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం చంద్ర శేఖర్ , మండల శాఖ కోశాధికారి గంగిశెట్టి రాజు, నంగునూరి సోమయ్య, పుల్లూరు శ్రీను, బుడమ సత్య నారాయణ, బెజగం నాగభూషణం,ఇమ్మడి నర్సిములు, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెల అమావాస్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని పాల్గొన్న పలువురు అభినందించారు. పెద్దల జ్ఞాపకార్థం అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్, పుల్లూరు నాగభూషణం ల జ్ఞాపకార్థం వారి చిన్న కుమారుడు పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతులు అవసరమైన బియ్యం అందించడం పట్ల పలువురు అభినందించారు.

## జమ్మికుంట పట్టణ కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద తనిఖీలు నిర్వహించిన పోలీసులు



ప్రజాగొంతుక/హుజురాబాద్/జమ్మికుంట

జమ్మికుంట పట్టణంలోని ప్రధాన కూడలి అయిన గాంధీ చౌరస్తా వద్ద సీఐ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ఏఎస్ఐ రవి సిబ్బంది మందు తాగి నడుస్తున్న వాహనాలను పట్టుకొని వెహికల్స్ సీజ్ చేసి చలానా వేసిన పోలీసులు ఏఎస్ఐ రవి మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపరాదని మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల దారిన పడతారని తెలిపారు ఒకసారి దొరికిన వ్యక్తులు మరొకసారి దొరికితే చట్టరీత్యా చర్యలు తీసుకొని జైలుకి పోవాల్సి ఉంటుందని తెలిపారు ఎస్ఐ రవి వెంట పోలీస్ సిబ్బంది జలీల్ సమ్మిరెడ్డి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా కరుణాకర్ రావు జన్మదిన వేడుకలు...

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...



వికేఆర్ కన్స్ట్రక్షన్ అధినేత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెలగపూరి కరుణాకర్ రావు జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో ఘనంగా నిర్వహించారు ఆదివారం గుర్రంపోడు మండలం బొల్లారం గ్రామంలో కర్ణాకర్ రావు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు నాయకులు కార్యకర్తలు శాలువాలు పూలే బోకెలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తిరుగుడు లింగారెడ్డి, వెంకటయ్య ,గ్రామస్తులు వెలగపూరి రాంబాబు రావు, శేఖర్ రావు ,ఎండి సర్వర్ ,శివ ,శంకర్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గోవుల పట్ల ఔదార్యం చాటుతున్న - నవ దుర్గా కంపెనీ మేనేజర్ బలరాం



అమావాస్య సందర్భంగా ఒక ట్రాక్టర్ వరిగడ్డి , 11500/- నగదు విరాళం అందజేత

గో సంరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

6వ వార్డు కౌన్సిలర్ లతాశ్రీ శ్రీశైలం గౌడ్

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో సోలిపూర్ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీకృష్ణ గోశాలలో గోవులకు సంరక్షణ కోసం శుక్రవారం అమావాస్య ఉన్న సందర్భంగా 6వ వార్డు కౌన్సిలర్ లతా శ్రీ శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ఒక టాక్టర్ వరిగడ్డి లోడు , 11500/- రూపాయలు విరాళ అందజేసే ఔదార్యం చాటుకున్నారు. అదేవిధంగా గో రక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. నా వంతుగా ఎల్లప్పుడూ దేవాలయం కు సహాయ సహకారాలు ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సిబ్బంది , రమణ తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల్ రావు కు శుభాకాంక్షలు తెలిపిన కిరణ్ గౌడ్..!!

అంతర్గాం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్



ప్రజా గొంతు/ గోదావరిఖని ప్రతినిధి

రామగుండం ముద్దుబిడ్డ అరకార వేణుగోపాలరావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్గా ఎన్నికై మొట్టమొదటిసారి రామగుండం గడ్డపై అడుగుపెట్టిన సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ తో కలిసి హర్కార వేణుగోపాల్ రావుకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అంతకముందు బి పవర్ హౌస్ గడ్డ వద్ద ఘనంగా స్వాగతం పలికి అక్కడ నుండి భారీ బైక్ ర్యాలీతో రామగుండం మజీద్ టర్నింగ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు సింగం సత్తయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి సత్తయ్య గౌడ్ ఎన్ ఎస్ యు ఐ అంతర్గా మండల ప్రెసిడెంట్ దార వేణి ప్రశాంత్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

## - సావిత్రిబాయి పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి

## పల్లగొర్ల మోదీరాందేవ్

వలిగొండ మార్చి 10 ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:



కస్తూరి పాఠశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా విద్యార్థులు అందరూ కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం సభను ఉద్దేశించి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ మాట్లాడుతూ స్త్రీల చదువు కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే దోపిడీ పీడన వివచ్చకు గురవుతున్న కాలంలో చదువుతో వెలుగులు తెచ్చిన పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి సమాజంలో అసమానతలు మీద అలుపెరుగని పోరాటం చేసి మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే అప్పుడున్న మనువాద సిద్ధాంత వ్యక్తులు ఆడపిల్లలకు చదువు చెప్పొద్దని రాళ్లు బెండ టమాటోలు విసిరిన ఆడపిల్లలకు చదువు చెప్పి నారీ శక్తి ధైర్యాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి సావిత్రిబాయి పూలే 129 వ రాజ్యాంగ సవరణ 33% రాజకీయ మహిళా రిజర్వేషన్లు లో బడుగు బలహీన వర్గాలకు సబ్ కోట కల్పించాలి అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు కల్పించాలని కోరారు ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం నాయకుడు గొలుసుల మధు, మేఘన, చందన,నందిని, స్పందన, మానస,రేవతి,మౌనిక, సోనీ, వెన్నెల, నవనీత, వైష్ణవి, మనీషా,తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్ లో వైభవంగా శ్రీ స్వామి అమ్మవార్ల రావణ వాహన సేవ

-కొనసాగుతున్న మహా కుంభాభిషేక మహాశివరాత్రి మహోత్సవాలు.

ప్రజా గొంతుక గద్వాల టౌన్.................



ఐదవ శక్తిపీఠం, దక్షిణ కాశీ, శ్రీశైల పశ్చిమ ద్వారం, తెలంగాణలో ఏకైక శక్తిపీఠం అయిన అలంపూర్ లో మహా కుంభాభిషేక , మహాశివరాత్రి మహోత్సవ కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం నాటికి ఏడవ రోజుకు చేరాయి, మొదటిరోజు సోమవారం నాటి నుండి ప్రారంభమైన మహా కుంభాభిషేక, మహాశివరాత్రి మహోత్సవ కార్యక్రమాలు ఆదివారం నాటికి ఏడవ రోజుకు చేరాయి .మొదటి రోజైన సోమవారం నాడు . శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల దేవాలయాల సముదాయంలో శ్రీ మహాగణపతి పూజ, పుణ్యాహ వాచనం, ఆచార్యది రుత్విగ్వరణము, రక్షాబంధనం, పంచగవ్య ప్రాశన, నాంది దేవత ఆహ్వానం, యాగశాల ప్రవేశం, అంకురార్పణ, అగ్ని మథనము, అగ్ని ప్రతిష్టాపన, వాస్తు, క్షేత్రపాలక, చతు షష్టి యోగిని, నవగ్రహ, సర్వతోభద్ర మండల దేవత ఆహ్వానం, వాస్తు హెూమం, వాస్తు పర్యాగ్ని కరణము తదితర కార్యక్రమాలు నిర్వహించారు. రెండవ రోజు అయిన మంగళవారం నాడు చతుర్వేద పారాయణములు, మూలమంత్ర హెూమములు, రుద్ర హెూమములు, చండీ హెూమములు, నీరాజన మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వినియోగం. సాయంత్రం చతుర్వేద పారాయణం, పంచసూక్త హెూమములు, నీరాజనం మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వినియోగము తదితర కార్యక్రమాలను నిర్వహించారు. మూడవ రోజు అయిన బుధవారం నాడు ఉదయం నుంచి చతుర్వేద పారాయణం, మూల మంత్ర హెూమములు, రుద్ర హెూమములు, చండీ హెూమములు, సాయంత్రం పంచసూక్త హెూమములు, మూలమంత్ర హెూమములు, నీరాజన మంత్ర పుష్ప, తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. నాలుగవ రోజైన గురువారం చతుర్వేద పారాయణం, మూలమంత్ర హెూమములు, రుద్ర హెూమములు, నీరాజనా మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వినియోగం, సాయంత్రం ధ్వజారోహణం కార్యక్రమం నిర్వహించారు. ఐదవ రోజైనా శుక్రవారం నాడు ఎంతో ఘనంగా మహా కుంభాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇతర పూజాది కార్యక్రమాలతో పాటు ఆరవ రోజుశనివారం శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణ మహెూత్సవాన్ని కన్నుల పండుగ గా రంగ రంగ వైభవంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులు శ్రీ స్వామి అమ్మవార్ల నామ స్మరణతో కళ్యాణాన్ని కనులారా తిలకించారు. శనివారం ఇతర పూజాది కార్యక్రమాలతో పాటు రాత్రి రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ రథోత్సవం పై ఉన్న శ్రీ స్వామి అమ్మవార్లను భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ రథోత్సవాన్ని కనులారా తిలకించారు. ఏడవ రోజైన ఆదివారం నాడు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజాది కార్యక్రమాలతో పాటు రావణ వాహన సేవ ను పురవీధుల మీదుగా ఊరేగింపు ను జరిపారు. ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య, ఆలయ నిర్వహణ అధికారి పురేందర్ కుమార్, ఆలయ ముఖ్య అర్చకుడు ఆనంద్ శర్మ, ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు వెంకటనారాయణ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి ఉత్సవమూర్తిని అశ్వవాహన సేవలో ఊరేగింపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వ వాహన దాత కర్నూలు వాస్తవ్యులు కరుణసింహారెడ్డి, డాక్టర్ అమరసింహారెడ్డి, ఆలయ ఈవో పురేందర్ కుమార్, చైర్మన్ చిన్న కృష్ణయ్య, ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.భక్తులు భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాలను తిలకించారు.

# సిసి రోడ్లను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సీసీ రోడ్ల ను ప్రారంభించారు. యాదగిరిగుట్ట మండలం లోని చోల్లేరు, మల్లిగూడెం, రామాజీ పేట,చిన్న కందుకూరు, బహుపేట, యసొజిగూడెం,కుమ్మరిగుడేం,మాసాయిపేట, గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన నిధులతో సిసి రోడ్లను బీర్ల ఐలయ్య స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి ప్రారంభించారు.

# రోడ్డుపై ఫీట్స్ వచ్చిన వ్యక్తిని కాపాడిన మంత్రి జూపల్లి



షాద్ నగర్ సమీపంలో రాయికల్ టోల్ ప్లాజా వద్ద ఘటన

మంత్రి పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

హైదరాబాద్ నుండి కొల్లాపూర్ వెళ్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సమీపంలొ గల రాయికల్ టోల్ ప్లాజా దగ్గర ఫిట్స్ వచ్చి ఒక వ్యక్తి కింద పడడం గమనించిన మంత్రి జూపల్లి కారులో నుంచి దిగి అంబులెన్స్ కి సమాచారం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అనుచరులతో బాధితుల హాస్పిటల్ కి తరలించారు. జాతీయ రహదారి పై వెళ్తున్న వాహనదారులు మంత్రి చేసిన సాయాన్ని హర్షం వ్యక్తం చేశారు.

# పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం జీ జిఎంఆర్



దేవరకద్ర (ప్రజా గొంతుక)వికె

పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి చాల్ల వంశీ చందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎంపీ అభ్యర్థి శ్రీ. చల్లా వంశీచంద్ రెడ్డి మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయ సమావేశ%శీ% ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా జియంఆర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజానీకానికి దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పార్లమెంట్ అభ్యర్థుల తొలి జాబితాలో మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానానికి టికెట్ పొందిన డా. చల్లా వంశీచంద్ రెడ్డి.తొలిసారిగా నేడు దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా ఎంపి అభ్యర్థి డా. చల్లా వంశీచంద్ రెడ్డిని నాయకులు, కార్యకర్తలు కలిసి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా మొదటి విడతలో ఎంపీ అభ్యర్థిగా ప్రకటించినందుకు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ. మల్లికార్జున ఖర్గే, శ్రీమతి. సోనియా గాంధీ, శ్రీ. రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జయంఆర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా చల్లా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ....ఈ ఎన్నికలు మనకు ఎంతో కీలకమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రెడ్డ ఇంచార్జి గా వ్యవహరిస్తున్న మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి, ముఖ్యమంత్రి, రాహుల్ గాంధీ బహుమతిగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పదాధికారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం.. మహాదానం



మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

తిమ్మాపూర్ శివాలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యామ్ సుందర్ రెడ్డి

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాల కన్నా అన్నదానం మహా దానమని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్ గ్రామంలోని శివాలయంలో శివరాత్రి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మామిడి శ్యామ్ సుందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు, గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యామ్ సుందర్ రెడ్డి లను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహేందర్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన పంటకు నష్ట పరిహారం ఇవ్వాలి



/సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం మందోళ్ళ గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల రైతు వల్లూరి శ్రీశైలం సుమారు 12 ఎకరాల వరి పంట నాటు వేయడం జరిగింది. ఈ రోజు నాటికి పూర్తిగా ఎండిపోవడం జరిగినది.దాదాపు ఒక ఎకరాకు ఖర్చు30000 వేల రూపాయలు ఖర్చు అయినది.కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామములో ఎండిన వరి పంట పొలాలను పరిశీలించడంజరిగినది.ఆరుగాలం శ్రమించి ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి సాగు చేసిన వరి పంట పొలాలు తను కళ్ళ ముందే చేతికొచ్చిన సమయంలో పూర్తిగా ఎండిపోయిన పోలాలను చూసి రైతులు అనేక అందోనలకు గురవుతున్నారు.రైతులు అత్మహాయలకు పాల్పడుతున్నారు.కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం రైతులను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బి అనురాధ,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూర్గు క్రిష్ణారెడ్డి,స్తానిక ఎంపిటిసి చెన్నబోయిన వెంకటేష్,మాజీ సింగిల్విండో చైర్మన్ చీర్క సంజీవ రెడ్డి సింగిల్విండో డైరెక్టర్ బోరేం నర్సిరెడ్డి,సిపిఎం మండల కమిటి సభ్యులు పొట్ట శ్రీను , కొండిశ్రీశైలం, సప్పిడి లక్ష్మారెడ్డి, మందబుచ్చి రెడ్డి,మాజీ వార్డ్ మెంబర్ పాపగల్లలింగుస్వామి,కస్తూరి లింగుస్వామి,చీరిక అలివేలు,ఇట్టబోయిన శేఖర్,పాపగళ్లహరీశ్,నీలశ్రీను,నర్సింహారెడ్డి,మంద లింగారెడ్డి,యాట ప్రశాంత్,వల్లూరి వెంకటేశం,నిట్టు లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన మెగా రక్తదాన శిబిరం



## రక్తదానం చేసి ప్రాణదాతల ఐదాం సింగల్ విండో డైరెక్టర్ రాజమోని.మధుసూదన్ గౌడ్

ప్రజా గొంతుక :షాద్ నగర్

కేశంపేట మండల అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సతీష్ నాయర్ గురుస్వామి జ్ఞాపకార్థంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైది. ఆదివారం ఆమనగల్ లైన్స్ క్లబ్, కేశంపేట అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన వచ్చింది.51 మంది రక్తదానం చేసి ప్రాణదాతలయ్యారు. గురు స్వామి జ్ఞాపకార్థం ఆయన పేరు మీద రక్తదానం చేయడం చాలా మంచి కార్యం అన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం గౌడ్, లైన్ నెంబర్ అంజిరెడ్డి, సింగిల్ విడో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్, మాజీ ఎంపీపీ విశ్వనాథం, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి అయ్యప్ప సేవా సమితి సభ్యులు పాండు గౌడ్, సంతోష్ కుమార్, మఠం శేఖర్, తిరుమల్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, రమేశ్, మహేశ్, అమ్రేశ్, సాయికుమార్, యుగెందర్, యాదయ్య, రాజేందర్,వీరెష్, శేకర్ గౌడ్ అయ్యప్ప సేవా సమితి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు...

## చెరువులలో నీరు నింపే ప్రణాళిక సిద్ధం



**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మండలంలోని లక్కారం ,చౌటుప్పల్ ,తంగడపల్లి చెరువులను పరిశీలించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.మునుగోడు నియోజకవర్గంలోని చాలా కాలంగా చెరువులను పట్టించుకోని కారణంగా అడుగంటి పోయాయని అన్నారు.ప్రతి వర్షపు నీటి చుక్కను చెరువులో నింపే భాధ్యత ప్రభుత్వంపై వున్నదని,గొలుసుకట్టు పద్ధతి ద్వార అన్ని చెరువులలో నీటిని నింపాల్సిన భాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని అన్నారు.చెరువుల సుందరీకరణ చేసి ఆహ్లాదకరంగా పార్కను ఏర్పాటు చేయాల్సి ఉన్నదని ,బెంగుళూరుకు చెందిన ఆనంద్ మల్లిగం అనే టెక్ మెన్ ఆఫ్ బెంగుళూర్ సిటీగా పేరొందిన నిపుణులతో పరిశీలించడం జరిగింది.త్వరలో ప్రణాళిక సిద్దం చేసి చెరువులను నింపి నీటి సమస్యలను తగ్గిస్తామని అన్నారు.

## శ్రీశైలంలో పదవ రోజుకు చేరిన మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు



ప్రజా గొంతుక గద్వాల టౌన్...............

శ్రీశైల క్షేత్రంలో మహా శివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలు ఆదివారం నాటితో పదవ రోజుకు చేరాయి. శ్రీశైల దేవాలయాలు, దేవాలయం వెళ్లే మార్గాలు అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. దేవాలయాలు దేవాలయ ప్రాంగణాలు రాత్రి వేళల్లో రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణలతో శోభాయామనంగా వెలిగిపోతున్నాయి. రంగురంగుల విద్యుత్ దీపాలతో శ్రీ స్వామి అమ్మవార్ల చిత్రాలు, వినాయకుడి తదితర చిత్రాలను రంగురంగుల విద్యుత్ దీపాలతోఏర్పాటు చేశారు.ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం విశేష పూజలు నిర్వహించారు. వీటితోపాటు పూర్ణాహుతి, కలశోద్వాసన, అవబృథం, త్రిశూల స్నానం, వసంతోత్సవం, సాయంత్రం దాసస్యం, నాగవల్లి, ఆస్థాన సేవ నిర్వహించారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



ప్రజా గొంతుక ప్రతినిధి,డిండి:

సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా దేవరకొండలో ఐబి బంగ్లా ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి రామావత్ రమేష్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే బాల్యంలోనే బాల్యవివాహం జరిగిన మహాత్మ జ్యోతిబాపూలే భార్యగా వెళ్లి తర్వాత తన భర్త వడిలో కూర్చొని విద్యాబుద్ధులు నేర్చుకొని నేర్చుకున్న విద్యను పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకి అందించాలన దృఢ సంకల్పంతో పేదలు ఉండే గ్రామాలలో తిరిగి విద్యాబోధన నేర్పించేదని ఆ క్రమంలోనే పేదలకు విద్య నేర్పించడానికి సావిత్రిబాయి పూలే వెళ్తుంటే అగ్రవర్ణాలు బురదతో పెడతో దాడి చేసినా తట్టుకొని పేద పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు గా గుర్తింపు తెచ్చుకున్నారు అనంతరం పేగు వ్యాధితో బాధపడుతున్నటువంటి వారిని చేరదీసి వైద్యం అందించినటువంటి మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని నేటి మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, ప్రజా సంఘం నాయకుడు కంబాలపల్లి వెంకటయ్య, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ చోల్లేటి భాస్కరాచారి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అంకం చంద్రమౌళి, వడ్డెర సంఘం నియోజకవర్గ ఇరగ దిండ్ల కృష్ణ,ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు రాచమల్ల నాగయ్య ముదిరాజ్, దళిత దండోరా సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు, బీసీ సంఘం పట్టణం ప్రధాన కార్యదర్శి పున్న శ్రీనివాస్,ఆర్యవైశ్య సంఘం వాణిజ్య సెల్ జిల్లా నాయకులు ఆలంపల్లి శ్రీనివాసులు,

ఓడ్డెర సంఘం పట్టణ అధ్యక్షులు వరికుప్పల శ్రీను,వీహెచ్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామదాసు వెంకటాచారి,అధికార ప్రతినిధి గుద్దేటి సైదులు,రామేశ్వరం,నేతాల్ అంజయ్య,పాలకృష్ణ, రవీందర్, మేకల అంజయ్య, ప్రజానాయక్,నల్ల శాంతిరాజు, సత్యం,ఎరకల కృష్ణ లెక్చరర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ : ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### -మహిళ అనుకుంటే శోధించి సాధించగలరు: మంత్రి సీతక్క



ములుగు : మహిళలు ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణి రుద్రమ, సమ్మక్క – సారలమ్మల ఆదర్శంగా తీసుకొని మేము ఎవరికి తీసిపోమంటూ ప్రతికూలతలోను అవకాశాలను చేజిక్కించు కుంటూ నాయకత్వ లక్షణాలను అవలంబించు కోవాలని రాష్ట్ర పంచా యితీరాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి (అనసూయ) సీతక్క అన్నారు,

ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని సాధన స్కూల్ గ్రౌండ్ యందు సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ %ఐ% ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినో త్సవంలో సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ %ఐ% ఫౌండేషన్ చైర్మన్ తస్లీమా మహ్మద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి,చట్టాలపై అవగాహన,మహిళల సాధికారిత,స్వయం సహాయక రంగాలపై అవగాహన కల్పించడం కోసం అమెరికాలో ఉండే కొంత మంది ఎన్నారైల సహకారంతో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తస్లీమా తెలిపారు,

అతిధులచే జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేశారు,

ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలు ఇలానే జీవించాలనే ఫార్ములా ఏమి లేదని, తన కోసం తన కుటుంబం కోసం ఆడవాళ్ళు తీసుకునే నిర్ణయాలను గౌరవించాలని, మహిళకు తన శక్తి సామర్థ్యా లెంటో మహిళలకు తెలుసు నని, సమ భావనతోనే మహిళా సాధికారిత సాధ్యం అవుతుందని, ఏ రంగాల లోనైనా మహిళల మహా రాణులుగా ఎదుగుతున్నారని సీతక్క అన్నారు,

ఈ కార్యక్రమంలో తులసి చంద్, ప్రీతి దయాల్, నీహారిక రెడ్డి, జ్యోతి, వసుద, మాలవత్ పూర్ణ, మహిళా ప్రతినిధులు, భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

ప్రజా గొంతుక ప్రతినిధి,డిండి:

సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా దేవరకొండలో ఐబి బంగ్లా ముందు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి రామావత్ రమేష్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే బాల్యంలోనే బాల్యవివాహం జరిగిన మహాత్మ జ్యోతిబాపూలే భార్యగా వెళ్లి తర్వాత తన భర్త వడిలో కూర్చొని విద్యాబుద్ధులు నేర్చుకొని నేర్చుకున్న విద్యను పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకి అందించాలన దృఢ సంకల్పంతో పేదలు ఉండే గ్రామాలలో తిరిగి విద్యాబోధన నేర్పించేదని ఆ క్రమంలోనే పేదలకు విద్య నేర్పించడానికి సావిత్రిబాయి పూలే వెళ్తుంటే అగ్రవర్ణాలు బురదతో పెడతో దాడి చేసినా తట్టుకొని పేద పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు గా గుర్తింపు తెచ్చుకున్నారు అనంతరం పేగు వ్యాధితో బాధపడుతున్నటువంటి వారిని చేరదీసి వైద్యం అందించినటువంటి మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని నేటి మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, ప్రజా సంఘం నాయకుడు కంబాలపల్లి వెంకటయ్య, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ చోల్లేటి భాస్కరాచారి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అంకం చంద్రమౌళి, వడ్డెర సంఘం నియోజకవర్గ ఇరగ దిండ్ల కృష్ణ,ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు రాచమల్ల నాగయ్య ముదిరాజ్, దళిత దండోరా సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు, బీసీ సంఘం పట్టణం ప్రధాన కార్యదర్శి పున్న శ్రీనివాస్,ఆర్యవైశ్య సంఘం వాణిజ్య సెల్ జిల్లా నాయకులు ఆలంపల్లి శ్రీనివాసులు,

ఓడ్డెర సంఘం పట్టణ అధ్యక్షులు వరికుప్పల శ్రీను,వీహెచ్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామదాసు వెంకటాచారి,అధికార ప్రతినిధి గుద్దేటి సైదులు,రామేశ్వరం,నేతాల్ అంజయ్య,పాలకృష్ణ, రవీందర్, మేకల అంజయ్య, ప్రజానాయక్,నల్ల శాంతిరాజు, సత్యం,ఎరకల కృష్ణ లెక్చరర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగ గా ఏడుపాయల రథఉత్సవం

పాపన్నపెట్ ప్రజా గొంతుక న్యూస్

అంగరంగ వైభవంగా ఏడుపాయల జాతర దుర్గమ్మ నామస్మరణతో ఏడుపాయల అటవీ ప్రాంతం ప్రతిధ్వనించింది. ఏడుపాయల జాతరలో అత్యంత కీలక ఘట్టమైన రథోత్సవం ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. జాతరలో పాపన్నపేట, మార్చ్ 10 దుర్గమ్మ నామస్మరణతో ఏడుపాయల అటవీ ప్రాంతం ప్రతిధ్వనించింది. ఏడుపాయల జాతరలో అత్యంత కీలక ఘట్టమైన రథోత్సవం సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. జాతరలో చివరి కార్యక్రమమైన రథోత్సవాన్ని తిలకించేందుకు చీకటిని సైతం లెక్క చేయకుండా భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు. వందలాది మంది భక్తులు రథాన్ని లాగుతూ తన్మయత్వం పొందారు. జాతరలో అత్యంత ప్రతిష్టాత్మకంగా కొనసాగే ఈ కార్యక్రమం రాత్రి 9 గంటలకు ప్రారంభమై 11 గంటలకు ముగిసింది.అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం ఏడుపాయల ఆలయ కమిటీ చైర్మన్ బాలాగౌడ్, ఈవో మోహన్ రెడ్డి ఎండోమెంట్ కార్యాలయం నుంచి డప్పు సప్పుళ్లతో రెవెన్యూ కార్యాలయానికి చేరుకున్నారు. రెవెన్యూ అధికారులను ఆలయ మర్యాదలతో ఎదుర్కొని, అక్కడి నుంచి నేరుగా నాగ్సాన్‌పల్లి చేరుకొన్నారు. అనాదిగా వస్తున్న ఆనవాయితీ ప్రకారం గ్రామ పెద్దకాపు అయిన సాయిరెడ్డిని బాజాభజంత్రీలు, డప్పు చప్పుళ్ల మధ్య ఎదుర్కొని, దుర్గమ్మ ఆలయం వరకు తీసుకువచ్చారు.

అక్కడి నుంచి వనదుర్గాభవానీ మాత ఉత్సవ విగ్రహాన్ని ఎదుర్కొని రథం గోలి వరకు తీసుకొచ్చారు. రథం గోలి సమీపంలో రథం ముందు పట్టు పరిచి అన్నం వంచి రాసిపోసే కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో 18 కులాలకు చెందిన పనిపాటల వాళ్లు పాల్గొన్నారు. అనంతరం జయజయధ్వానాలు చేస్తూ రథాన్ని లాగే కార్యక్రమం రథం గోలి ప్రాంతం నుంచి ప్రారంభించారు. ఇది నేరుగా రాజగోపురం వరకు కొనసాగింది.

వేలాది మంది తాళ్లతో రథాన్ని లాగారు. ఈ అపురూప ఘట్టాన్ని తిలకించడానికి ఏడుపాయలలో మూడు రోజుల తిష్ట వేసిన భక్తులు చెట్లు, గుట్టలు, బండరాళ్లపై ఎక్కుతూ పోటీపడ్డారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మెదక్ జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు.

కార్యక్రమం జయప్రదం కావడానికి ఏడుపాయలలోనే ఉండి అనుక్షణం జాతర పర్యవేక్షిస్తూ అధికారులను అప్రమత్తం , ఆలయ కమిటీ చైర్మన్ బాలాగౌడ్ ఈఓ మోహన్ రెడ్డి అధికారులను సమాయాత్తపరిచారు.

విద్యుత్ దీపాలతో అలంకరణ

%ఏడుపాయలలో రథం గోలి సమీపంలో రథాన్ని రంగురంగుల కాగితాలు, విద్యుద్దీపాలతో మెరిమెట్లు గొలిపేలా అలంకరించారు. ఈ కార్యక్రమం రాత్రి సమయంలో ప్రశాంతంగా ముగిసింది. దీంతో సంబంధిత అధికారులతో పాటు పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

విద్యుత్ దీపాలతో అలంకరణ%గా

%ఏడుపాయలలో రథం గోలి సమీపంలో రథాన్ని రంగురంగుల కాగితాలు, విద్యుద్దీపాలతో మెరిమెట్లు గొలిపేలా అలంకరించారు. ఈ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. పనులు ఎంతవరకు వచ్చాయంటూ ఏడుపాయలకు చేరుకొని జాతర ప్రాంతం మొత్తం కలియదిరిగారు. పలు సలహాలు సూచనలు సైతం అందించారు. ఉన్నత స్థాయి అధికారులు పలుమార్లు సమీక్ష నిర్వహించడంతో జాతర విజయవంతమయ్యింది. ఏదిఏమైనా అధికారులు ప్రత్యేక చొరవతో జాతర ముగిసింది.

పోటెత్తిన భక్తజనం..

మూడు రోజుల పాటు కొనసాగే ఏడుపాయల జాతరకు భక్తుల సంఖ్య రోజురోజుకు పెరిగింది. రెండోరోజైన ఆదివారం బండ్లు తిరిగే కార్యక్రమానికి భక్తులు లక్షలాదిగా హాజరయ్యారు. ఆ భక్తులకు తోడు మూడో రోజైన సోమవారం రథోత్సవాన్ని తిలకించడానికి మరింత మంది విచ్చేశారు. మూడు సంవత్సరాల క్రితం నూతనంగా నిర్మించిన పోతంశెట్టిపల్లి రోడ్డు వైపు నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో రావడం కనిపించింది. గతంలో ఘనపూర్ ఆనకట్ట వైపు నుంచి అధిక సంఖ్యలో ఏడుపాయలకు భక్తులు చేరుకునేవారు. నూతన రోడ్డు ఏర్పడడంతో పోతంశెట్టిపల్లి వైపు రద్దీ భారీగా పెరిగింది. ఇక నారాయణఖేడ్, జహీరాబాద్ ప్రాంతాల వారు మాత్రం నాగ్సాన్‌పల్లి వైపు నుంచి ఏడుపాయలకు చేరుకున్నారు.




# కమలం వైపు ఆకర్ష్.. లాభమేనా?

మహా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అశోక్ చవాన్ కాంగ్రెస్‌కి రాజీనామా చేయడంలో వ్యక్తిగత ప్రయోజనం ఉండవచ్చు. ఆయన రాజీనామా వల్ల ఆ పార్టీకీ, ప్రతిపక్ష ఇండియా కూటమికి ఎదురుదెబ్బంటూ వార్తలు వచ్చాయి.సాధారణంగా పెద్ద నాయకుడు పార్టీ మారినప్పుడల్లా ఇలాంటి కథనాలు వెలువడుతుంటాయి. కానీ,అశోక్ చవాన్ విషయం ఆలోచిస్తే ఆయన మహారాష్ట్రలో పార్టీకి చేసింది పెద్దగా ఏమి లేదు.

పైగా, ఆయన హయాంలో చోటు చేసుకున్న ఆదర్శ హౌసింగ్ సొసైటీ కుంభకోణం వల్ల ఆనాటి మహారాష్ట్ర ప్రభుత్వంపైనా, కాంగ్రెస్ పార్టీపైనా మచ్చ పడింది.ఆయన మాదిరిగా మహారాష్ట్రలో మరో ఇద్దరు ప్రముఖ నాయకులు కాంగ్రెస్ పార్టీ నుంచి వైదొలగి అజిత్ పార్టీలోనూ, ఏకనాథ్ షిండే పార్టీలోనూ చేరనున్నట్టు వార్తలు వచ్చాయి. అశోక్ చవాన్ కూడా బీజేపీలో చేరుతారనీ,రాజ్యసభ టికెట్ ఇస్తామన్న పిలుపుతోనే ఆయన కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారంటూ వార్తలు వచ్చాయి. లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలు ఒకేసారి జరగనున్నాయి. కనుక, ఎన్నికల లోపు ఇంకా చాలా మంది గోడదూకే అవకాశం ఉందంటున్నారు.వీరందరూ వ్యక్తిగత అజెండాతో ఎంతో కాలంగా తమను ఆదరించిన పార్టీకి గుడ్‌బై చెబు తున్నారు. వీరిలో మిలింద్ దేవరా కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడన్న పేరుంది. ఇతర రాష్ట్రాల్లో కూడా ఇదే మాదిరి పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో ఆర్ఎల్‌డి ఇండియా కూటమి నుంచి వై దొలగి ఎన్‌డిఏ చేరారు. ఆర్ఎల్‌డి వ్యవస్థాపకుడు అజిత్ సింగ్ బీజేపీకి వ్యతిరేక పంథాని అనుసరించేవారు. అజిత్ సింగ్ తండ్రి చరణ్ సింగ్‌కి కేంద్రం ఇటీవల భారత రత్న పురస్కారాన్ని ప్రక టించింది.

ఆ ప్రకటన, ఆర్ఎల్‌డి వైదొలగడం రెండూ ఒకేసారి జరగడం వల్ల చరణ్‌సింగ్‌కి భారత రత్న ఇవ్వడం వల్లనే ఆ పార్టీ ఎన్‌డిఏలో చేరినట్టు ప్రచారం జరిగింది. కొత్తగా చేరిన వారితో బీజేపీ,దాని నేతృత్వం లోని ఎన్‌డి ఏ కూటమి బరువు ఎక్కువైన పడవలా తయారవుతుందేమోనన్న సందేహాలు వ్యక్తం అవుతు న్నాయి. అయితే, అయోధ్యలో రామాలయం నిర్మాణం సాకారం కావడంతో బీజేపీ పట్ల జనాకర్షణ ఉందన్న మాట వినిపిస్తోంది. గతంలో ఇందిరాగాంధీ బంగ్లాదేశ్ యుద్ధంలో విజయం సాధించినప్పుడు, ఆమెహత్యా నంతరం జరిగిన ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌లోకి ఇదే మాదిరిగా భారీ ఎత్తున చేరికలు ఉండేవి.కాంగ్రెస్ ముక్త భారత్ (కాంగ్రెస్ లేని భారత్) బీజేపీ లక్ష్యమే కావచ్చు, కానీ, కాంగ్రెస్ నుంచి వచ్చిన వారినే చేర్చుకోవడం వల్ల ఆ పార్టీకి ప్రయోజనకరమన్న ప్రశ్న తలెత్తుతోంది. మధ్యప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో కూడా



బీజేపీ లోకి క్యూ కట్టేందుకు పలువురు ప్రతిపక్ష ఎంపీలు సిద్ధంగా ఉన్నారు. వీరందరికీ గేట్లు తెరిస్తే, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ టికెట్ల పంపిణీ క్లిష్టతరమవుతుంది. ఇప్పటికే, చాలా చోట్ల ఒకే స్థానానికి ఇద్దరు,ముగ్గురు పోటీ పడుతున్నారు. రాజకీయాల్లో ఏ పార్టీ అధికారం లో ఉంటే, అందులో చేరడం విశేషమూ కాదు, అసాధా రణమూ కాదు.

ఎవరిని పడితే వారిని ఆహ్వానించి అక్కున చేర్చుకోవడం వల్ల వచ్చే ప్రమాదాన్ని బీజేపీ పెద్దలు గుర్తించాలి.చేర్చుకునేటప్పుడు బాగానే ఉంటుంది. అది బలుపు కాదు, వాపు అన్న సంగతి తర్వాత తెలుస్తుంది. బీజేపీలో ఇప్పటికే కాంగ్రెస్ సంస్కృతి వచ్చి చేరిందన్న మాటలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్‌లో అప్రదిష్టపాలైన వారిని చేర్చుకోవడం వల్ల తమ పార్టీకి ఏమంత మేలో కమలనాథులు ఆలోచించాలి. పార్టీ అగ్రనాయకుల దృష్టికి రాకుండానే, రాష్ట్ర స్థాయిలో ఈ చేరికలు, కూడికలు జరుగుతున్నట్టు భోగట్టా. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తరచూ ప్రకటించే 370 స్థానాల సంఖ్యను చేరుకునే అవకాశం ఇప్పటికే ఉంది కనుక, ఇక పైన ఆయారామ్‌లకు పార్టీ తీర్థం ఇచ్చే ముందు అన్ని కోణాల్లో ఆలోచించడం అత్యవసరం. ఎన్నికల షెడ్యూ లు ప్రకటన తర్వాత ఈ చేరికలు ఇంకా భారీ ఎత్తున ఉండవచ్చు. చాలా రాష్ట్రాల్లో అధికార పార్టీల్లోకి ప్రతి పక్షాల ఎమ్మెల్యేలు చేరడం కోసం తెరవెనక సంప్రదింపు లు జరుపుతున్నారు.

అయితే గతంలో మాదిరిగా వేటు పడుతుందేమోనని కొందరు వెనక్కి తగ్గుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ పరిస్థితి ఉంది. రాజ్యసభ ఎన్నికలకు బలాన్ని సమకూర్చుకోవడానికి ఫిరాయింపు లను అధికారంలో ఉన్న పార్టీలు ప్రోత్సహిస్తున్నాయి. రాజ్యసభ ఎన్నికలకు ఎమ్మెల్యేల సంఖ్య సరిపోని రాష్ట్రాల్లోనే అధికార పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహి స్తున్నాయి. మహారాష్ట్రలో మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ రాజ్యసభ టిక్కెట్టు ఆశించి పార్టీ ఫిరాయించినట్టు సమాచారం. అలాగే ఎన్సీపీ అజిత్, ఉద్ధవ్ వర్గాలు కూడా ఈ మాదిరిగా ప్రత్యర్థి శిబిరాల నుంచి ఎమ్మెల్యేల ను ఆకర్షించేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా సాగిస్తున్నాయి.